జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 343 | హైదరాబాద్, అక్టోబరు 03 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# కెసిఆర్ జాతీయ పార్టీ ముహూర్తం ఖరారు

## ఐదో తారీకు 1.19 నిమిషాలకు 9న ఢిల్లీలో సభ ఏర్పాటు



హైదరాబాద్ : ఈ నెల 5న దసరా పండుగ రోజున టీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ పార్టీని ప్రకటించనున్నారు. టీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ ఆదివారం సమావేశమయ్యారు. భేటీకి మంత్రులు, ఎంపీలతో పాటు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పార్టీ ఏర్పాటుపై నేతలతో చర్చించారు. దసరా పండుగ రోజున టీఆర్ఎస్ కార్యవర్గ పార్టీ సమావేశం జరుగనున్నది. జాతీయ పార్టీగా మార్పుపై 283 మంది టీఆర్ఎస్ సభ్యులతో విస్తృత స్థాయి తీర్మానం ప్రవేశపెట్టి.. ఆమోదం తెలుపనున్నారు. అదే రోజున మధ్యాహ్నం 1.19 గంటలకు మూహూర్తం నిర్ణయించగా.. జాతీయ పార్టీపై సీఎం కేసీఆర్ ప్రకటన చేయనున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 9న ఢిల్లీలో బహిరంగ సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది. సమావేశం అనంతరం మంత్రి సత్యవతి మాట్లాడుతూ దసరా రోజున జాతీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలిపారు.రేగ కాంతారావు మాట్లాడుతూ 5న సీఎం కేసీఆర్ సంచలనాత్మక ప్రకటన చేయబోతున్నారన్నారు. దేశ ప్రజలు, యువతా సీఎం కేసీఆర్ రాక కోసం చూస్తున్నారని, కొన్ని పార్టీలు విలీనం కావడంతో పాటు మరికొన్ని పార్టీలు కలిసివచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ విషయాలన్నింటిని పార్టీ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ వివరిస్తారన్నారు. ఈ నెల 5న ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్‌లో సమావేశమై.. పార్టీలో అందరితో చర్చించి తీర్మానం పెట్టనున్నట్లు తెలిపారు.

# భావిభారతం మొత్తం బహుజనులదే..

## ప్రముఖ అంబేద్కరిస్టు జెబి రాజు

- బహుజన నాయకత్వంతోనే నిజమైన దేశాభివృద్ధి : డాక్టర్ కటికల శివ భాగ్యారావు బహుజన్....
- అంబేద్కర్, బుద్ధుడు, పూలే చిత్రాలతో ఉన్న పోస్టల్ స్టాంప్ లను రిలీజ్ చేసిన ఎన్ టి ఆర్ జిల్లా ఎస్ పి మోకా సత్తిబాబు ఐ పి ఎస్ ....
- రెండు తెలుగు రాష్ట్రాలలో త్వరలో రాజకీయ పార్టీగా అవతరించనున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి : గూడూరు సీతామహాలక్ష్మి





విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ): అత్యున్నత ఉద్యోగం వదిలి బహుజనుల సేవకు అంకితమైన డాక్టర్ శివ భాగ్యారావు ను చూస్తే చాలా ఆనందంగా ఉందని, ఆయన ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడని అన్నారు. (మిగతా 2లో..)

## హైదరాబాద్ లో ఉగ్ర పేలుళ్ల కుట్ర భగ్నం



హైదరాబాద్ :ఉగ్రవాదుల భారీ కుట్రను హైదరాబాద్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లతో నగర ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని కుట్ర పన్నిన ముగ్గురిని అరెస్టు చేశారు. అబ్దుల్ జాహెద్, మాజ్ హసన్ ఫారూఖ్, మహ్మద్ సమియుద్దీన్ లను అరెస్టు చేసి.. వారి నుంచి నాలుగు హ్యాండ్ గ్రెనేడ్ లు, రూ.5.50 లక్షల నగదు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్ జాహెద్ కు పాకిస్థాన్ కు చెందిన ఐఎస్ఐతో లింకులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ లో ఉగ్రదాడులు చేసేందుకు పాక్ నుంచే అతడికి నిధులు, నాలుగు హ్యాండ్ గ్రెనేడ్స్ అందాయని వెల్లడించారు.నగరంలో జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలతో పాటు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాలు, దసరా ఉత్సవాలు జరిగే ప్రాంతాలు లక్ష్యంగా దాడులు చేయాలని జాహెద్ అండ్ టీం ప్లాన్ చేసిందని పోలీసులు చెప్పారు. మాజ్ హసన్ ఫారూఖ్, మహ్మద్ సమియుద్దీన్ లతో కలిసి అబ్దుల్ జాహెద్ గ్రెనేడ్ దాడులకు సంబంధించిన ప్లానింగ్స్ చేశాడని వివరించారు. అబ్దుల్ జాహెద్ తో పాటు ఏడుగురి పై సిట్ కేసు నమోదు చేసింది.

## గాంధీజీ అహింస పద్ధతి ప్రపంచం మొత్తానికి స్ఫూర్తి: మంత్రి హరీశ్‌రావు



పఠాన్ చెరులో గాంధీ జయంతి సందర్భంగా పార్కు ప్రారంభం చేయడం సంతోషంగా ఉందని మంత్రి హరీష్ రావు అన్నారు. పఠాన్‌చెరు పట్టణంలో మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితోపాటు కలిసి గాంధీ పార్కును ప్రారంభించారు. గాంధీ అహింస విధానంలో బ్రిటిష్ వాళ్ల నుండి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. గాంధీజీ అనుసరించిన అహింస పద్ధతి ప్రపంచం మొత్తానికి స్ఫూర్తిగా నిలిచింది. కొందరు గాంధీజీని కూడా కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.పఠాన్ చెరులో 250 కోట్లతో మల్టీ స్పెషాలిటీ నిర్మాణం కాబోతుంది. హైదరాబాద్‌కు కృష్ణ జలాలు తెచ్చి తాగునీటి సమస్యను శాశ్వతంగా లేకుండా చేశాం. తెలంగాణ లో కరెంటు, తాగునీటి సమస్య లేకుండా చేసాము. ప్రతీ రంగంలో తెలంగాణ రాష్ట్రం కేంద్రం నుండి అవార్డులను సాధిస్తుంది. మిషన్ భగీరథ కు నీతి ఆయోగ్ నిధులు ఇవ్వమన్నా కేంద్రం ఇవ్వలేదు. తెలంగాణకు మిషన్ భగీరథ పథకానికి అవార్డు వచ్చినా సంకుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణకు అవార్డులు వస్తున్నాయని కేంద్రం అవార్డ్స్ బంద్ చేస్తుంది కావచ్చన్నారు.తెలంగాణ ఏర్పాటుకు అడ్డం కాదు, నిలువు కాదు అన్న వాళ్లు ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు..నోటికి వచ్చినట్టు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు 'సద్దుల బతుకమ్మ' శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్



హైదరాబాద్ :రాష్ట్ర పండుగ బతుకమ్మ ఆఖరి రోజైన 'సద్దుల బతుకమ్మ' సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు.. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటా పాటలతో, పల్లెలు పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావారణాన్ని సంతరించుకున్నాయని అన్నారు.విజయాలనందించే విజయ దశమిని స్వాగతిస్తూ ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతమయ్యాయని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా, ప్రజలంతా సుఖ శాంతులతో జీవించేలా దీవించాలని మరోసారి అమ్మవారిని సీఎం కేసీఆర్ ప్రార్థించారు.

## గుజరాత్‌లో 'ఆప్' ప్రభుత్వం

### 'ఇంటెలిజెన్స్ బ్యూరో' నివేదిక చెబుతోంది: కేజ్రీవాల్



అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రధానంగా దృష్టిసారించింది. ఆ పార్టీ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ గుజరాత్‌లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుజరాత్‌లో ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే స్వల్ప తేడాతో ఆప్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) నివేదిక ద్వారా ఈ విషయం తెలిసిందని అన్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున తమ పార్టీకి మరింత మద్దతు ఇవ్వాలని గుజరాత్ ప్రజలను కోరారు.కాగా, గుజరాత్‌లో ఆప్ ఓట్లను చీల్చేందుకు బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఐబీ నివేదిక ద్వారానే ఈ విషయం కూడా తెలిసిందని చెప్పారు. ఐబీ నివేదికతో బీజేపీ అసంతృప్తిగా ఉందని, దీంతో కాంగ్రెస్, బీజేపీ కలిసి ఉన్నత స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకు కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు.

## క్షీణించిన ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యం.. ఐసీయూలో చికిత్స



లక్నో: ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యం ఆదివారం క్షీణించింది. దీంతో హర్యానా గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌కు ఆయనను తరలించారు. ఐసీయూ వార్డులో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తండ్రి అయిన 82 ఏళ్ల ములాయం సింగ్ యాదవ్ గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అనారోగ్యం వల్ల గత కొన్నేళ్లుగా ఆయన ప్రజల్లోకి రాలేదు.కాగా, ములాయం సింగ్ యాదవ్ కొన్ని వారాలుగా మేదాంత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అయితే ఆదివారం ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో ఐపీయూ వార్డులో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. ఇంటర్నల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ సుశీల కటారియా ఆధ్వర్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.మరోవైపు ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్పీ చీఫ్, ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్ వెంటనే యూపీ నుంచి ఢిల్లీకి ప్రయాణమయ్యారు. ములాయం సోదరుడు శివపాల్ సింగ్ యాదవ్ కూడా ఢిల్లీ సమీపంలో ఉన్న మేదాంత హాస్పిటల్‌కు బయలుదేరారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## పండుగల వేళ, వరుస సెలవులు.. సొంతూళ్లకు బైలెల్లిన సిటీ జనం!



హైదరాబాద్, : వృత్తి, జీవనోపాధికోసం హైదరాబాద్ మహానగరంలో నివసిస్తున్న ప్రజలు పండుగ వేళ సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఈనెల 5న దసరా పండుగ, 3న పెద్ద బతుకమ్మ పండుగ ఉండడం, వచ్చే గురువారం వరకు వరుస సెలవులు ఉండటంతో నగరంలోని చాలామంది సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లడానికి శనివారం 500 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. నగరంలోని నలు మూలల్లో జీవిస్తున్న ప్రజలు సొంత గ్రామాలకు వెళ్లడానికి ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టేషన్లతోపాటు సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, లింగంపల్లి రైల్వేస్టేషన్లకు తరలివెళ్తుండటంతో నగరంలోని రోడ్లన్నీ ట్రాఫిక్‌తో కిటకిటలాడుతున్నాయి.ట్రాఫిక్‌తో సమయానికి చేరుకోలేమని భావించినవారు మెట్రోరైలును ఆశ్రయిస్తుండంతో మెట్రోస్టేషన్లు కూడా కిటకిటలాడుతున్నాయి.

# భావిభారతం మొత్తం బహుజనులదే..







(మొదటి పేజీ తరువాయి)

ఎన్ టి ఆర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మోకా సత్తిబాబు.విజయవాడ లో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎపి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా అంబేద్కరిస్టు జెబి రాజు, గౌరవ అతిధిగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు బహుజన్ ఐఆర్ఎస్, వీఆర్ఎస్,ఆత్మీయ అతిధిగా గూడూరు సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొదట బుద్ధుడు, పూలే, అంబేద్కర్ చిత్రాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఎన్ టి ఆర్ జిల్లా ఎస్ పి మోకా సత్తిబాబు అంబేద్కర్, పూలే, బుద్ధుడు ముగ్గురు మహనీయులు కలిసి ఉన్న పోస్టల్ స్టాంపు ను రిలీజ్ చేశారు..

**ఈ సందర్భంగా మోకా సత్తిబాబు మాట్లాడుతూ..** తాను అంబేద్కరిస్టునేనని, అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఇండియన్ రెవిన్యూ సర్వీస్ వంటి అత్యున్నత ఉద్యోగం వదిలి పే బ్యాక్ టు సొసైటీ అన్న నినాదం తో బహుజనుల కొరకు ఇన్ని సంస్థ లు ఏర్పాటు చేసిన డాక్టర్ కటికల శివ భాగ్యారావు ను అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బహుజనుల కొరకు ఆయన చేస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోతాయన్నారు. బహుజనుల కొరకు స్నేహ టివి, మాస్టర్ కీ టివి (అంబేద్కర్ టివి ) ప్రజాపాలన పత్రికలను ఏర్పాటు చేశారని శివ భాగ్యరావును ఆయన అభినందించారు.

**ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు బహుజన్ మాట్లాడుతూ..**డబ్బు రాజకీయాలను శాసిస్తుందని అంటారు కానీ ఆశయాలు ఉన్న జనాన్ని చూసి ఆ డబ్బే పారిపోతుందని,బహుజన నాయకత్వంతోనే నిజమైన దేశాభివృద్ధి సాధించగలమని, నేటివరకు బహుజన రాజ్యాధికారం కావాలని పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి లో చేరిన సభ్యుల సంఖ్య 95,000 గా ఉండగా ఇది రాబోయే కాలంలో లక్షలలో సభ్యులుగా చేరి బహుజన రాజ్యాధికారం సాధించటం తథ్యం అన్నారు.రానున్న 2024 ఎలక్షన్లో విజయం మనదే అని ధీమా వ్యక్తం చేస్తూ, రానున్న కాలంలో దేశ రాజకీయాలను సైతం పార్స్ ఓ గొప్ప మార్పు తీసుకురాబోతుందని అన్నారు. అందుకు పార్స్ ఆశయాలు మెచ్చి ఇతర పార్టీలో ఉన్న అభ్యుదయ వాదులు కూడా పార్స్ లో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.మెంబర్ షిప్,అడ్వకేట్స్, మీడియా పార్స్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ గా ఉండబోతుందన్నారు.రేపు షాడో క్యాబినెట్ ను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ ప్రెసిడెంట్ జెబి రాజు మాట్లాడుతూ** ... పార్స్ అధికారంలోకి రావాలి అంటే మీడియా అవసరం ఎంతైనా ఉందని అలాంటి మీడియాని మన శివ భాగ్య రావు ఎంతో త్యాగం చేసి స్నేహ టివి,మాస్టర్ కీ ఛానల్, ప్రజాపాలన తెలుగు దినపత్రిక లాంటి మీడియా



సంస్థలను స్థాపించారన్నారు.బహుజనుల కొరకు అంత త్యాగం చేసి స్థాపించినటువంటి మీడియాని అందరం సద్వినియోగం చేసుకొని పార్స్ ని పవర్ లోకి ఎలా తీసుకురావాలో నిరంతరం ప్రతి ఒక్కరూ గుర్తెరిగి వారి భుజస్కంధాల మీద ఈ బాధ్యతను మోయాలని అలాగే రాబోయే ఎలక్షన్లలో రాజకీయ పార్టీని పవర్ లోకి తీసుకురావాలని దానికి అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయ్యాలని ఆయన కోరారు.భావిభారతం మొత్తం బహుజనులదేనని ఆయన పేర్కొన్నారు.

**పార్స్ ఏపీ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ..**తాను ప్రతి నిమిషం పార్స్ కోసమే పనిచేయాలని దృఢ సంకల్పంతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నానని, డాక్టర్ శివ భాగ్య రావు, జేబీ రాజు లాంటి మహోన్నత వ్యక్తులు బహుజన రాజ్యాధికార సాధన కోసం శ్రమిస్తున్నటువంటి క్రమం తనను అబ్బురపరిచిం దన్నారు. బహుజనులకు రాజ్యాధికార సాధనే లక్ష్యం గా తాను కూడా ఈ కార్యక్రమం లో పాలు పంచుకుంటున్నానని తెలిపారు .రెండు తెలుగు రాష్ట్రాలలో రానున్న ఎన్నికలలో రాజకీయ పార్టీగా పోటీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. దోచుకుని, దాచుకుని,కోట్లు కూడబెట్టడానికి రాజకీయాల్లోకి రావట్లేదని బహుజనులకు రాజ్యాధికారం ఇస్తే దేశాభివృద్ధి ఎలా ఉంటుందో చూపించడానికి



రాజకీయాల్లోకి వస్తున్నామన్నారు.

**కె.చాంద్ మాట్లాడుతూ...**కమ్మవారు కమ్మ కులస్తులకు సహాయపడతారని,రెడ్డి కులస్తులు రెడ్డి కులస్తులకు సహాయపడతారని మనందరం ఆ కులాల వారికే ఉపయోగపడుతున్నామని,వారికే ఓటేస్తున్నామని ఇకనుండి బహుజనుల కోసం ఎంతో ఉన్నతమైన సివిల్ సర్వెంట్ ఉద్యోగాన్ని కూడా తృణప్రాయంగా వదులుకొని ఈ బహుజనులకు రాజ్యాధికారం కావాలి అని కృత నిశ్చయంతో మన ముందుకు వచ్చి బహుజన రాజ్యాధికారానికి కృషి చేస్తున్న శివ భాగ్యారావు వెంట నడుద్దామన్నారు.

**ఎవి పార్స్ స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు మాట్లాడుతూ...**ఇప్పటివరకు నిశ్శబ్ద విప్లవం లా ఎన్ జి ఓ సేవలకే పరిమితమైన పార్స్ ఇకనుండి రాజకీయంగా ముందుకు సాగనుందని,రానున్న ఎన్నికలలో రెండు తెలుగు రాష్ట్రాలలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తరపున బహుజన నాయకులు పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**పార్స్ కోశాధికారి గురజాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..**బహుజనుల సమస్యలను తీర్చడంలో మీడియా పాత్ర ఎంత గొప్పదో తెలపడానికి తానే గొప్ప ఉదాహరణ అని తాను సొంతంగా 70 వరకు బహుజనుల సమస్యలను మీడియా సహకారంతో పరిష్కరించ గలిగానని,బహుజనులందరికీ ఉపయోగపడాలని పిల్లి రాజుతో సంయుక్తంగా తాము సొంతంగా ప్రజాపాలన, మాస్టర్ కీ ఆఫీస్ ను ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో ప్రజాపాలన దినపత్రిక ను ఉమ్మడి గుంటూరు జిల్లా మొత్తం విస్తరించబోతున్నట్లు ఆయన తెలిపారు.

**పార్స్ అధికార ప్రతినిధి ప్రసాద్ మాట్లాడుతూ...**పార్స్ అధికారం లోకి వస్తేనే అనేక జాతులకు న్యాయం జరుగుతుందని నేటి వరకు ఏ రాజకీయ పార్టీ కూడా బహుజనుల బాగోగులు చూసింది లేదన్నారు.

**రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ బలరాం మాట్లాడుతూ..**బహుజనులకు రాజ్యాధికారం సాధించడం, యువత కు నిరుద్యోగాలనుండి దూరం చేయడం, ఎస్ సి ఎస్ టి బీసీ మైనార్టీ లను ఏకతాటి పైకి తెచ్చి రాజ్యాధికారం సాధించడమే పార్స్ తక్షణ లక్ష్యం అన్నారు.







**రేపల్లె నియోజకవర్గ కంటెంట్ ఓనర్ డాక్టర్ కాగితపు వర ప్రసాద్ మాట్లాడుతూ..**బహుజనులందరిని భాగస్వాములు చేసి గ్రామస్థాయి నుండి పార్టీ ని బలోపేతం చేసి బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యం గా పార్స్ ముందుకెళ్తుందన్నారు.

**రిటైర్డ్ జడ్జ్ వెర్రా రామదాసు మాట్లాడుతూ..**బహుజనులందరూ కలిసి ఉన్నప్పుడే రాజ్యాధికారం సాధించగలుగుతామని అందరం కలిసి ఉంటేనే బలమని విడివిడిగా ఉంటే పడగొడతారన్నారు. తల్లిదండ్రులు పిల్లల ను లా చదివించాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో ఎన్ టి ఆర్ జిల్లా ఎస్ పి మోకా సత్తిబాబు ఐపిఎస్ ను, పార్స్ ఎపి ఇంచార్జి, ఈ మధ్యనే తన ఉద్యోగానికి వి ఆర్ ఎస్ ఇచ్చి పూర్తి స్థాయిలో బహుజనుల సేవకు అంకితమైన గూడూరు సీతామహాలక్ష్మిని, గుంటూరు లో ప్రజాపాలన దినపత్రిక, మాస్టర్ కీ ఛానల్ ఆఫీస్ ను ప్రారంభించిన పార్స్ కోశాధికారి గురజాల శ్రీనివాస్ రావు ను, ఆ ఆఫీస్ కు ఇంచార్జ్ గా ఉన్న పిల్లి రాజు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పరమ శివన్, అల్లాడి పున్నారావు, ఎర్రగొర్ల రామారావు, బాజీ,శివకిరణ్, కళింగ వీ రాజు, వాసుదేవరావు బొమ్మిడి యాదవ్, ఆర్. రమేష్, కురగంటి హనుమంతరావు, బి. నర్సింహా రావు, రెళ్ల గురుమూర్తి, చెల్లి రత్నశ్రీ, రమేష్ కుమార్, చెన్నుపల్లి నాగరాజ వర్మ, రేపూడి డోర్కా రాణి, ఉన్నవ నాగరాజు, నూకతోటి బాబురావు,గుండాల వరప్రసాద్,గోన మరియమ్మ, కామార్జహ, స్థాలిన్ బాబు, మేళం రాజు తదితరులు పాల్గొన్నారు.















































## ఘనంగా బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన:మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం లో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గాంధీ, శాస్త్రి సిద్ధాంతాలు, ఆశయాలు ఎంతో ఉన్నతమైనవని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయే బాధ్యత నేటి తరం పౌరులపై ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర్యము కోసం చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమని కొనియాడారు. అనంతరం గాంధీ పార్కుకు వెళ్లి గాంధీ విగ్రహంకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గాంధీ జయంతి సదర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,జిల్లా కలెక్టర్ భారతి హొలికేరి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతు సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన వారు గాంధీ అని అన్నారు. అనంతరం గాంధీ పార్క్ లోని గాంధీ, నెహ్రూ లకు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పల్లె భూమేష్, ఉన్నత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరుట్ల జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్ జన్మదిన వేడుకలు



కోరుట్ల, అక్టోబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోరుట్ల జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామల ప్రజాప్రతినిధులు,నాయకులు వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిట్టి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ప్యాక్స్ చైర్మన్లు,ఉప సర్పంచ్ లు, రైతు సంఘ సభ్యులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధం కంటే అహింసా మార్గము గొప్పది

**విపివిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్**



వికారాబాద్ బ్యూరో 2 అక్టోబర్ ప్రజాపాలన : ఆయుధం కంటే అహింస మార్గమే గొప్పదని రుజువు చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం అధ్యక్షుడు అశోక్ అన్నారు. ఆదివారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అధ్యక్ష ఉపాధ్యక్షులు అశోక్ వేణు ప్రధాన కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం అధ్యక్షులు పి అశోక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలకపాత్ర పోషించారని తెలిపారు. అహింస మార్గాన్ని ఎంచుకొని బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టి దేశ ప్రజలకు విముక్తి కలిగించారు అని అన్నారు. మహాత్మా గాంధీ యొక్క అహింస మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కులాలను మతాలను రెచ్చగొట్టకుండా శాంతియుత మార్గంలో ప్రభుత్వాలను నడపాలన్నారు. పబ్లిక్ వాయిస్ ఫోరం కూడా అహింస మార్గంలో వికారాబాద్ జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ వాయిస్ జిల్లా ఉపాధ్యక్షులు వేణు, పబ్లిక్ వాయిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి జె రాములు, ఫోరం సభ్యులు రాజు, సి ప్రవీణ్, హరేందర్ , రాములు , మహేందర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



కోరుట్ల,అక్టోబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోని మాదాపూర్, పైడిమడుగు,కల్లూరు,జోగన్ పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారత దేశ స్వాతంత్ర్యం కోసం సత్యం , ఆహింస మార్గాలలో నడిచి భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఆహర్నిసలు పోరాడిన వ్యక్తి గాంధీ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల జెడ్పీటీసీ దారిషెట్టి లావణ్య,మాదాపూర్ గ్రామ సర్పంచ్ రాజేష్,ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి,కల్లూరు గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, పైడి మడుగు గ్రామ సర్పంచ్ దమ్మ భీమరెడ్డి , గ్రామ ఎంపిటిసి గడికోప్పుల మాధురి గోపాల్, పిఏసిఎస్ చైర్మన్ అయిలేని జగన్మోహన్ రావు మరియు యుత్ అధ్యక్షులు మర్రిపల్లి జనార్ధన్ , ఉపాధ్యక్షులు బండి శంకర్ , ప్రధాన కార్యదర్శి సంకోజు రవికుమార చారి, జోగన్ పల్లి గ్రామ సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య, ఉప సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి,తేలు రాములు,బిట్కు సహదేవ్, పోతవేని శేఖర్, ముత్యపు రాజశేఖర్, భూమి వినోద్, పల్లికొండ రాజు, బండి బసయ్య ,సిద్దే సురేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోరుట్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

కోరుట్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి ఎంపీపీ తోట నారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు, ఎంపిటిసి గుగ్గిల సురేష్, ప్రియాంక ఎంపీడీవో నీరజ, నాయకులు ధనుంజయ్, రుద్ర శ్రీనివాస్ మరియు సూపర్డెంట్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి సేవలు వెలకట్టలేనివి

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల, అక్టోబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలుగా ధరించి ఎన్నో పోరాటాలు చేసి భారత స్వాతంత్ర్య సంగ్రామ ముఖ చిత్రంగా మహాత్మ గాంధీ అయ్యారని మరియు లాల్ బహదూర్ శాస్త్రి భారత దేశ రెండవ ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని , శాస్త్రి గారు భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్రధారి అని, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడని. అతను 1920లలో భారత స్వాతంత్ర్యోద్యమంలో తన స్నేహితుడు నితిన్ ఎస్లావత్ తో కలసి చేరాడని. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్లాల్ నెహ్రూ కు నమ్మకస్తుడైన అనుచరుడయ్యాడని 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలోచేరి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా (1951%--%56), తరువాత హోంమంత్రిగానే కాక ఇతర భాధ్యతలను కూడా చేపట్టాడని అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీం, మండలం ఉపాధ్యక్షులు ముహమ్మద్ నబీ,కోరుట్ల పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల కృష్ణ ప్రసాద్,పట్టణ కాంగ్రెస్ సెక్రటరి దండవెని వెంకట్, పట్టణ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ ఎంభేరి సత్య నారాయణ,కాంగ్రెస్ నాయకులు హమీద్, ముజ్బీత్, నజ్జు,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: ఎస్ఐ తెజావత్ కవిత



బోనకల్, అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి: బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు అభినందనీయమని స్థానిక ఎస్ఐ టి కవిత అన్నారు. మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బిపీ, షుగర్, కంటి, దంత ప్రత్యేక మెగా క్యాంపును ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల ప్రజల అభ్యున్నతి కోసం, అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి పేరుతో క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ గత రెండు సంవత్సరాలుగా రూ.100 కే బిపీ, షుగర్ మందులను అందజేస్తూ క్యాంప్లను నిర్వహిస్తూ పేదల మన్ననలనుపొందుతుందన్నారు. ఈ క్యాంపు విశేషతను గ్రామాల్లో తీసుకెళ్లి మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకున్నప్పుడే క్యాంపుకు సార్ధకత కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా క్యాంపును నిర్వహించే మేఘశ్రీ హాస్పిటల్ వైద్యులను, సిబ్బందిని ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఈ క్యాంపులో మేఘ శ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్, ఎల్ గంగాధర్ గుప్తా, దంత వైద్య నిపుణులు ఎస్ ఉదయ్ కిరణ్, సీనియర్ ఆర్థో ఫిజియోథెరపిస్ట్ బుంగ శిరీష లు వైద్య సేవలు అందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు, హాస్పటల్ వైద్యులు, క్యాంపు నిర్వహకులు, సీపీఐ శ్రేణులు ఎస్ఐ కవితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపీడబ్ల్యూఏటీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, వైఎస్ ఎంపిపి గుగులోత్ రమేష్, గార్లపాడు ఎంపిటిసి ముక్కపాటి అప్పారావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, యంగల గిరి, కళ్యాణపు భవాని తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ ఆదర్శాలను అనుసరించాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 2 అక్టోబర్ ప్రజాపాలన : జాతీపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ఆదివారం మాహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో గాంధీ చిత్ర పటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సత్యాగ్రహమే అయుధంగా శాంతి, అహింస మార్గములో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గములో పయనించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి కోటాజీ, కలెక్టర్ కార్యాలయ ఏ. ఓ. అమరేందర్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు పరిరక్షణ సమితి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాండ్ల శ్రీనివాస్




మంచిర్యాల టౌన్,అక్టోబర్ 02, ప్రజాపాలన : సమాచార హక్కు పరిరక్షణ సమితి మంచిర్యాల మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శి గా వేముల రమేష్ లను నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశాల మేరకు రాష్ట్ర కోఆర్డినేటర్ ఉత్తరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గోలి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ వైద్య శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు డా" రెవెల్లి రాజలింగు, ఉపాధ్యక్షులు మాదాసు వెంకటేశ్వర్లు, నస్పూర్ మండల అధ్యక్షుడు రామిల్ల రాజేష్ చేతులమీదుగా నూతనంగా నియమించబడిన వారికి నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీసీ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని, అదే విధంగా నాపై నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యత నాకు అప్పగించినందుకు అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా నా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అన్నారు.

## జేఎస్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు..



ఖమ్మం, అక్టోబర్ 2 (ప్రజా పాలన న్యూస్): గాంధీ జయంతి దినోత్సవ వేడుకలను మధిర మండలం లో ఘనంగా నిర్వహించారు. జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ ఆధ్వర్యంలో మధిర, సిరిపురం, ఖమ్మం లో గాంధీ జయంతిని జె యస్ యస్ సెంటర్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డైరెక్టర్ రాధాకృష్ణ గాంధీ గారి హౌనత్యం, గొప్పతనం గురించి తెలిపారు, గాంధీ గారు సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాట పటిమతో ఎంతో సహనం తో అగ్లెయులతో పోరాడి భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహానుభావుడు మన గాంధీ. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే మనకు నిజమైన స్వాతంత్రం వచ్చిందని,మనదేశాన్ని మనం కాపాడుకోన గాలిగాము అని డైరెక్టర్ రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జె యస్ యస్ లబ్ధిదారులు, స్టాఫ్,రిశోర్స్ పర్సన్స్ జాస్మిన్, యస్ కె. రజియా, గ్రామ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఎంపీపీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

రూపాయి పెట్టుబడి లేకుండా...
భాగస్వాములు అవ్వండి...

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా, కొన్ని వర్గాలు,కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన, 3 ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలను ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే OC లలోని అభ్యుదయ వాదులు , బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ,ప్రజాపాలన తెలుగు దినపత్రిక ను మండలాల వారీగా పెట్టుబడి లేకుండా 60 % - 40% నిష్పత్తిలో పాట్నర్ షిప్ ఇస్తుంది. మీ మీ ప్రాంతం లో 100 లేదా 50 పేపర్లు చొప్పున తీసుకొని పార్ట్నర్గా చేరి మీ ప్రాంతంలో పత్రికాధిపతిగా ఆదాయంతో పాటు ఎనలేని గౌరవాన్ని పొందండి.

వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించండి.
8886022523,9000621111,9948725373

ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 03, అక్టోబరు 2022

## 'ఆర్యుల దండయాత్ర' ఓ కట్టుకథ, కుట్ర కథ!

ఆర్యులు భారతదేశంలో అనాదిగా నివసిస్తున్న ప్రజలు కాదని, పచ్చికబయళ్లను వెదుక్కొంటూ, పశువుల మందలను తోలుకొంటూ 2500 సంవత్సరాల కిందట బయట నుంచి వచ్చిన దేశదిమ్మరులని, వాయవ్య సరిహద్దు దాటుకొని దండెత్తి వచ్చి అప్పటికే బాగా అభివృద్ధి చెందిన సింధూనాగరికతను ధ్వంసం చేసి క్రమంగా దేశమంతా విస్తరించారనే ఒక వికృత సిద్ధాంతాన్ని యూరోపియన్లు చరిత్ర గ్రంథాల్లో ఎక్కించారు. ప్లాసీ యుద్ధం తర్వాత, అనగా ప్రత్యక్ష బ్రిటిష్ పాలన ప్రారంభమైన తర్వాత ఈ చరిత్ర వక్రీకరణ ప్రారంభమైంది. ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్ మాక్స్‌ముల్లర్ 19వ శతాబ్దపు ద్వితీయార్థంలో వేదాలను, ఉపనిషత్తులను ఇంగ్లీషులోకి అనువదించాడు. ఆర్యుల తొలి సాహిత్యాన్ని తాను కాచి వడబోశాననే నమ్మకాన్ని కలుగజేసి, వేదాలనే రుజువులుగా చూపి ఆర్యులు మధ్యాసియాలోని సమర్‌ఖండ్ నుంచి వలస వచ్చారని సిద్ధాంతీకరించాడు. అప్పటి నుంచి ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి మేధావులు భాషాశాస్త్రము, పురావస్తుశాస్త్రము, మానవలక్షణ శాస్త్రము, జన్యు శాస్త్రము, పర్యావరణ శాస్త్రములలో ఆధారాల కోసం అన్వేషిస్తూ ఇదే సిద్ధాంతాన్ని రకరకాల మలుపులు తిప్పారు. కొందరు ఉత్తర ధృవం నుంచి వలస వచ్చారన్నారు. తూర్పు యూరపులోని హంగెరీ ప్రాంతం (స్ప్టెప్పె) అని మరికొందరు వాదించారు. కాదు బాల్టిక్ తీరంలోని లిథువానియా అనే మరుగుజ్జు దేశం అని మరికొందరు స్కాలర్లు సిద్ధాంత గ్రంథాలు రూపొందించారు. వేర్వేరు సిద్ధాంతాలైనా వీటన్నిటికీ ఈ క్రింది తర్కమే మూలాధారం: 1. సంస్కృత పదాలకు, యూరోపియన్ భాషల పదాలకు మధ్య సారూప్యత ఉంది. 2. వేదాల్లో ఆర్యులు ప్రస్తావించిన వృక్ష, జంతు, పక్షి జాతులు తూర్పు యూరపుకు సంబంధించినవి. 3. అనాదిగా సింధూలోయలో ఉంటున్న మూలవాసులు పరిణితికి చెందిన నాగరికతను రూపొందించుకొన్నారు. ఆర్యుల తండాలు ఆ నాగరికతను ధ్వంసం చేశాయి. భారతీయ పండితులు అనేకమంది ఈ వాదనలను తిప్పికొట్టారు. యం.యం. గంగాధర ఝా ఆర్యుల తొలినివాసం 'బ్రహ్మర్షిదేశం'గా నిర్ధారించాడు. డి.యన్. త్రివేద ముల్తాన్ సమీపంలోని దేవికా నదీ ప్రాంతమని సూచించాడు. యల్.డి. కల్లా కాశ్మీర్, హిమాలయ ప్రాంతం అని పేర్కొన్నాడు. యన్.ఆర్. వరాడ్‌పాండే (ఆక్స్‌ఫర్డ్ పట్టభద్రుడు) యూరోపియన్ స్కాలర్ల వాదనలన్నిటినీ తోసిపుచ్చుతూ కూలంకషంగా, సమగ్రంగా తన 'ఆర్యన్ ఇన్వేషన్ ఎ మిత్' గ్రంథంలో సమాధానం ఇచ్చాడు. పైన పేర్కొన్న మూడు తర్కాల్లో భాషా సారూప్యాల అంశమే అత్యంత ప్రధానమైనది. ఈ సందర్భంలో రెండంశాలు ముఖ్యంగా ప్రస్తావించబడుతున్నాయి. 1. సంస్కృతం, యూరోపియన్ భాషల పదమూలాల (ధాతువుల) మధ్య సారూప్యత ఉంది. ఇది ధ్వని ప్రధానమైనది. ఈ భాషల్లో ధాతువుల నుంచి నామవాచకాలను, క్రియలను రూపొందించే పద్ధతి కూడా ఒక్కటే. 2. కుటుంబపరమైన బాంధవ్యాలను సూచించే 'అమ్మ', 'అన్న', వంటి పదాల విషయంలోనూ సాధారణ అంకెల విషయంలోనూ ఎంతో సారూప్యత ఉంది. ఉదాహరణకు అమ్మను సంస్కృతంలో 'మా' అనగా, ఇంగ్లీషులో 'మదర్', ఫ్రెంచ్‌లో 'మెరె', జర్మన్‌లో 'మట్టర్' అంటారు. మకారం మీద ఆధారపడిన ధ్వని రూపాలివి. సంస్కృతంలో మూడును 'త్రయ' అనగా, ఇంగ్లీషులో 'త్రి', ఫ్రెంచ్‌లో 'ట్రయస్', జర్మన్‌లో 'ట్రయి' అంటారు. ఏ భాషకైనా మూడు పార్శ్వాలుంటాయి. పదజాలం, వ్యాకరణం, లిపి. భారతీయ భాషలకు లిపి తప్ప మిగిలిన రెండు పార్శ్వాలు ఒక్కటే. అందుకే బెంగాలీ మాట్లాడేవారు తెలుగును, తెలుగు మాట్లాడేవారు బెంగాలీని సులభంగా సంభాషించడం ద్వారా నేర్చుకోగలుగుతున్నారు. రాయలేకపోవచ్చు. చాలా భారతీయ భాషల 'లిపి'ల మధ్య కూడా సారూప్యత ఉంది కానీ మాట్లాడగలరు. ఇదేవిధంగా తెలుగు మాట్లాడేవారు ఫ్రెంచ్‌ని, ఫ్రెంచ్ మాట్లాడేవారు తెలుగును నేర్చుకోలేరు. ధ్వనులను (శబ్ద ఉచ్చారణలను) వ్యక్తం చేయడానికి సంస్కృతం, ఇతర భారతీయ భాషల్లో (తమిళం తప్ప) 56అక్షరాలను ఉపయోగిస్తారు. యూరోపియన్ భాషల్లో కేవలం 26 అక్షరాలతోనే అన్ని శబ్దాల ఉచ్చారణలను వ్యక్తం చేస్తారు. లిపి విషయంలో యూరోపియన్ భాషలకు, సంస్కృతానికి ఏరకమైన సారూప్యత లేదు. సంస్కృతానికి యూరోపియన్ భాషలకు మధ్య వ్యాకరణాలకు సంబంధించిన విషయంలో కూడా ఏరకమైన సారూప్యం లేదు. వ్యాకరణాలు పూర్తిగా భిన్నమైనవి. కొన్ని సర్వనామాల విషయంలో ధ్వని సారూప్యత ఉన్నంతమాత్రాన సంస్కృత, లిథువానియన్ మొదలగు యూరోపియన్ భాషల మూలాలు ఒకటే అని చెప్పడం సాధ్యం కాదు. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం వల్ల ఒక భాషలోని పదాలు మరొక భాషలోకి చేరుతుంటాయి. గ్రీకు భాష పుట్టడానికన్న కొన్ని వేల యేండ్ల ముందే సంస్కృతం పరిణితి చెందిన భాషగా రూపొందింది. అందుచేత సంస్కృత పదాలు కొన్ని గ్రీకు భాషలోకి, గ్రీకు భాష ద్వారా ఇతర యూరోపియన్ భాషల్లోకి చేరడం సహజమే. ప్రాచీన మెసపటోమియాకు చెందిన హిట్టైట్ భాష 1500 పూ.సా.శ నాటిదని ఆ భాషలోని శాసనాలను బట్టి చరిత్రకారులు నిర్ధారించారు. అప్పటికే వేదనాగరికత ఉన్నత దశకు చేరుకుని ఉంది. సంస్కృతం హిట్టైట్ భాషలో నుంచి ఆవిర్భవించడం హాస్యాస్పదం. హిట్టైట్ శాసనాలలోనే ఋగ్వేద దేవతలను పోలిన (మిత్ర, వరుణ, ఇంద్ర) పేర్లున్నాయి. వలసపోయినవారు తమ పూర్వీకుల సీమలను అంత సులభంగా మర్చిపోరు. పర్షియాను ఇస్లాం ఆక్రమించుకోగా, మతం మారడానికి ఇష్టపడని పార్శీలు భారత్‌కు వలసవచ్చారు. వారు వెయ్యేండ్లుగా పర్షియాను (నేటి ఇరాన్) మర్చిపోలేదు. ప్రాచీన ఈజిప్షియన్లు, ఫోనీసియన్లు తమ పూర్వీకుల ప్రదేశాలను సరిగ్గా గుర్తించలేకపోయినా, శతాబ్దాల పాటు వాటిని స్మరించుకుంటూనే వచ్చారు. యూదులు రెండువేల యేండ్లుగా ఇజ్రాయేల్‌ను మర్చిపోలేదు. వలసపోయినవారు తమ పూర్వనివాసస్థానాల పేర్లను కొత్తచోట పెట్టుకొంటుంటారు. న్యూ ఆర్లియన్సు, న్యూయార్క్, న్యూ ఇంగ్లాండ్, న్యూ సౌత్‌వేల్స్ పేర్లు అటువంటివే. ఆర్యులు కూడా ఎక్కడి నుంచో వచ్చి ఉంటే, ఆ ప్రదేశాల పేర్లు ఏదో రూపంలో ప్రస్తావించి ఉండేవారు. ఋగ్వేదంలో ఒక్కచోట కూడా భారతదేశానికి వెలుపల ఉన్న ఒక్క నదిని కాని, పర్వతాన్ని కాని, పట్టణాన్ని కాని, సరస్సును కాని పేర్కొనలేదు. ఋగ్వేదంలోని పేర్లన్నీ సంస్కృతంలోనే ఉన్నాయి. ఇతర భాషలకు చెందిన పేరు ఒక్కటి కూడా వేదాల్లో లేదు. ఋగ్వేదంలో ఎక్కడా పర్షియా ప్రస్తావన లేదు. కాని పర్షియన్ల అవెస్తా గ్రంథంలో సప్తసింధు ప్రస్తావన ఉంది. మైనాక పర్వతం, హైరవతి, హరయు నదుల ప్రస్తావనలున్నాయి. హిమాలయాల్లోని ఒక పర్వతం మైనాక. సరస్వతికి బదులు హైరవతి, సరయుకు బదులు హరయు అవెస్తాలో పేర్కొనబడ్డాయి. శ్రీకంఠశాస్త్రి- యజ్ఞ దేవత సోముడి జన్మస్థానం గురించి అనుమానాలను నివృత్తి చేశాడు. "సంహితలు సంకలనం చెయ్యబడడానికి ముందే యజ్ఞాల కర్మకాండ ఏర్పడింది. అందుచేత సోముడి జన్మస్థానం ఉత్తర పంజాబ్‌లోని ముజవంత, లేక ముజవంత పర్వత ప్రాంతం. అక్కడే యజ్ఞకుండంలో బలియిచ్చే ఆచారం ప్రారంభమైంది" అని తార్కికంగా చూపించాడు. గంగ నుంచి సింధూనది వరకు విస్తరించిన సప్తసింధు ప్రాంతమే తమ పూర్వీకుల నివాసస్థానమని ఋగ్వేదంలో ఆర్యులు పేర్కొన్నారు. సప్తసింధును 'దేవ నిర్మితం' అని 'దేవకృతయోని' అని కీర్తించారు. బయటి నుంచి వచ్చినవారు ఇక్కడి నదులను, పర్వతాలను అంతటి భక్తిశ్రద్ధలతో పూజించలేరు. ఇక్కడి భూమి పట్ల వారిలో మాతృభావన నిర్మాణం కాదు.

# కటకటాలు, 'కర్తవ్య' బోధలు..!

ప్రధాని మోదీ ఇటీవల ఢిల్లీలో నేతాజీ సుభాష్ చంద్రబోసు భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. బ్రిటిష్ రాజ్యాన్ని గుర్తుచేసే 'రాజ'పథ్ రూపురేఖలు మార్చి 'కర్తవ్య'పథ్ అని పేరు పెట్టారు. అక్కడ గతంలో తొలగించిన కింగ్ జార్జ్ విగ్రహం స్థానంలో బోసు విగ్రహాన్ని నెలకొల్పటం, ఈ 'కర్తవ్య'పథ్ అన్న పేరు మార్పు- రెండూ బానిసత్వం నుంచి విముక్తికి సంకేతాలన్నారు. 'గంగ ఉదకము తెచ్చి.. పూజలు చేతమంటే... ఎంగిల'ని గుర్తు చేసినట్టుగా, ఎంత వదిలించుకుందామన్నా బీజేపీకి కాంగ్రెస్ 'ఎంగిలి' పోవటం లేదు! లోగడ పటేల్, ఇప్పుడు బోసు... రెండూ కాంగ్రెస్ నాయకుల విగ్రహాలే. అంతేకాదు, ఇద్దరూ హిందుత్వ రాజకీయాల వల్ల హతుడైన గాంధీని మహాత్ముడన్నవారే. అయినా ఆ విగ్రహాలకు కొత్త భాష్యం, కొత్త సంకల్పం చెప్పుకోవాలి కదా. వీటి విశిష్టతని మోదీ వివరిస్తూ- ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ తరుణంలో 'కర్తవ్య'పథానికి బాటలు వేస్తున్నాం అన్నారు. ఈ కర్తవ్య బాట కూడా నిజానికి కాంగ్రెసు ప్రధాని ఇందిరాగాంధీ మొదలుపెట్టిందే. ప్రాథమిక హక్కులు మాత్రమే ఉంటే చాలదని, ప్రాథమిక కర్తవ్యాల్ని కూడా చేర్చుతూ రాజ్యాంగానికి 42వ సవరణ చేసింది ఇందిరాగాంధీనే. ఆమె ఎమర్జెన్సీ కాలంలో ప్రజల హక్కుల్ని కాలరాసి, పత్రికల నోరునొక్కి, లక్షమందిని జైలుపాలు చేశారు. ఆమె తర్వాత కర్తవ్యాల్ని మళ్ళీ అంత గట్టిగా నొక్కి చెప్పింది మోదీగారే : 'స్వతంత్రం వచ్చాక 75ఏళ్ల పాటు మన అందరికీ ఒక జబ్బు పట్టుకుంది. మనం హక్కుల గురించి మాట్లాడుతూ, కర్తవ్యాల్ని విస్మరించాం, కాలాన్ని వృథా చేశాం. కర్తవ్యాన్ని అశ్రద్ధ చేసి దేశాన్ని బలహీన స్థితికి తెచ్చాం. ఈ లోటుని వచ్చే పాతికేళ్ళ పూరించుకుందాం' అంటూ, జనవరిలో ఒక కార్యక్రమంలో మోదీ ప్రసంగించారు. అందుకు తగ్గట్టుగానే హక్కుల్ని నొక్కి చెప్పేవారి ఆజాదీని రద్దుచేసి, చార్జి షీటు కూడా లేకుండానే జెయిల్లోపెట్టి, అత్యున్నత కోర్టుల సహకారంతో 'కర్తవ్య'పథంలో సాగుతున్నారు. అర్బన్ నక్సల్ మేధావులే నక్సల్స్ కన్నా ప్రమాదకరం అని హోం మంత్రి అమిత్ షా నొక్కి చెప్పి, మనని 'కర్తవ్య'పథంలో



నడిపిస్తున్నారు. ఇది కాంగ్రెసు వలె 'మాటల' ప్రభుత్వం కాదు. అందువల్ల కర్తవ్యమెరిగి, ఒళ్లు దగ్గిర పెట్టుకొని, చాలామంది మీడియాని నడుపుతున్నారు. అడుసు తొక్కనేల, కాలు కడగనేల? ఎవరో నోరు నొక్కేస్తున్నారని అనుకోటమెందుకు? మనమే ఫ్రీ సెన్సార్షిప్ పాటిస్తే పోలా? పత్రికా స్వేచ్ఛని లెక్కించే ప్రపంచ ర్యాంకింగులో మన దేశం 150 స్థానానికి పడిపోయిందని మనల్ని అపఖ్యాతి పాలుచేయటానికి విదేశీ సంస్థలు చెప్తున్న మాటల్ని పట్టించుకొని జాతి వ్యతిరేకులం కావటం ఏమంత శ్రేయస్కరం కాదు కదా! నెహ్రూ వ్యతిరేకత 'పరివార్' భాషే అని కొట్టిపారేయకుండా, బోసు విగ్రహ ప్రాశస్త్యాన్ని తెల్సుకోవాలి. పాశ్చాత్య విద్యతో నెహ్రూ బ్రిటిష్ మానస పుత్రులయ్యారని అంటారు గానీ, బోసు కూడా కేంబ్రిడ్జి విద్యా సంపన్నుడే. ఇద్దరూ సోషలిస్టులే అయినా మహాత్మగాంధీ శిష్యులే. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో దారులు వేరయ్యాయి. నెహ్రూ ఫాసిస్టు వ్యతిరేకిగా ఇంగ్లాండు వైపు నిల్చి, 1946లో బ్రిటిష్ హయాంలోనే తాత్కాలిక ప్రధాని అయ్యారు. బోసు జర్మనీ-జపాన్ నేతృత్వంలోని ఫాసిస్టు కూటమి మద్దతుతో జపాన్ ఆక్రమిత అండమానులో ప్రవాస ప్రభుత్వ నేత అయ్యారు. సైనిక శిక్షణ లేని కాంగ్రెస్ రాజకీయ నేత ఇండియన్ నేషనల్ ఆర్మీ వ్యవస్థాపకుడెలా అయ్యారన్న ప్రశ్న కూడా చాలామందికి రాదు! బోసు హిట్లరుని 1942మేలో స్వయంగా కలిసారు. బోసుకి హిట్లరు బెర్లినులో ఉన్న ఫాసిస్టు ప్రచార రేడియో కేంద్రాన్ని, యూరపులో తనకి లొంగిన భారతీయుల్ని ఒప్పగించారు. అలాంటి మూడువేల మంది 'ఫ్రీ ఇండియా లెజియన్' పేరుతో జర్మనీ సేనల్లో ఉండేవారు. 1944 తర్వాత వారు నాజీ పార్టీ పోరాట విభాగంలో భాగమయ్యారు. జర్మన్లు కాకపోయినా వారిని 'ఆర్య సంతతి'గా చేర్చుకొన్న హిట్లరు బోసుని తమ జలాంతర్గామిలో భద్రంగా పంపగా, 1943 మేలో జపాన్ ఆక్రమణలోని దీవుల్లో దిగారు. సింగపూరు యుద్ధంలో లొంగిన భారతీయుల్ని జపాను ఆర్మీ ఆఫీసర్ల నేతృత్వంలో బోసుకి ఇచ్చారు. వలస పాలకుల తర్ఫీదులో ఎదిగిన బ్రిటిష్ ఇండియా యుద్ధ ఖైదీల్ని జైల్లో కూర్చోబెట్టి పోషించటం కన్నా తమ పక్షాన వాడుకొందామని జర్మనీ-జపాను భావించాయి. ఆ ఖైదీల్ని సేనా నాయకులతోపాటు బోసుకి అప్పగించాయి. కాంగ్రెసు బైటికి వచ్చిన విభీషణుడు, బ్రిటన్‌కి వ్యతిరేకంగా సాయుధంగా పోరాడాలన్న, జనాకర్షణకల నేత బోసు. కఠోర సత్యం ఏమంటే బ్రిటిష్ 'సేవక' చైతన్యం నుంచి వచ్చి బ్రిటిష్ వ్యతిరేక సేనలైన వారంతా పొట్టకూటికోసం యుద్ధ కాలంలో వలస సైన్యంలో చేరిన పేద రైతాంగ జనం. జై కిసాన్‌లే అత్యధికంగా జై జవానులవుతుంటారు, నాడైనా నేడైనా. 'దేశభక్తి డ్రెస్సు'లో కొన్నేళ్ళు పనిచేసి రిటైరయ్యాక, ఎవరిదగ్గరో సెక్యూరిటీ డ్యూటీయే వారి 'అగ్నిపథం'. యుద్ధంలో ఫాసిస్టు వ్యతిరేక కూటమి గెలవటంతో, 1945 జూన్‌లో మణిపూర్ సమరంలో బోసు సేనలు, జపాన్ సేనలు ఓడిపోయాయి. 30వేల మంది చనిపోగా మిగతావారు మలయాకి తరలివెళ్ళి, లొంగిపోయారు. బోసు జపాన్లో తలదాచుకోటానికి వెళ్లారు. అలాటి కొందరు బ్రిటిషువారి దృష్టిలో యుద్ధ నేరస్థులయ్యారు. వారి పక్షాన చివరికి బ్రిటిష్ మానస పుత్రులైన నెహ్రూ తదితరులే కేసులు వాదించారు. బోస్ విగ్రహం నెలకొల్పటం, రాజ్‌పథ్ పేరు మార్పు ద్వారా బానిసత్వం నుంచి విముక్తి అని మోదీ చెప్తుండగానే 96ఏళ్ల ఎలిజబెత్ మరణం వార్త వచ్చింది. ఆ రాణిని కలిసిన వైనాన్ని మోదీ తన్మయంతో చెప్పారు. నేటికీ కామన్ వెల్తులో కొనసాగుతున్న మన ప్రభుత్వం అధికారిక సంతాపాన్ని ప్రకటించింది. విగ్రహాలు, పేర్లు ఎన్ని మార్చినా, మన చట్టాలు, ఐపీసీ, సీఆర్పీసీ, కోర్టులు, జైళ్లు, నల్లకోట్లు, గవర్నర్లు, పార్లమెంటు పద్ధతులు.. వెరసి మన ప్రజాస్వామ్యంలో అన్నీ బ్రిటిష్ పద్ధతులే. మన రాజ్యాంగంలో 75శాతం క్లాజులు 1935 వలస చట్టం నుంచి యథాతథంగా తీసుకున్నవే. నేటి ఆజాదీలో నాటి రాజద్రోహ చట్టం కింద కేసులు చాలా పెరిగిపోయాయి. బ్రిటిషు వారసత్వాన్ని వదిలేసాం అని మోదీ చెప్పారు కానీ బోసు విగ్రహంపైన పాత బ్రిటిషు వలస కాలం నాటి ఛత్రఛాయ (కెనోపీ), కామన్వెల్తు సభ్యత్వం అలాగే ఉండిపోయాయి. ఇప్పుడు అమెరికా నయా వలస కనుసన్నల్లో, ఇందిరమ్మ నిర్దేశించిన 'కర్తవ్య'పథంలో మోదీ ముందుకు సాగుతున్నారు. నెహ్రూ బదులు బోసు ప్రధానైతే దేశం ఎంతో ముందుకు పోయేది అన్నారు మోదీ. బోసు తాయెత్తు పని చేస్తుందేమో చూడాలి. మనది విగ్రహారాధకుల దేశం. ఆ బొమ్మలకి వేర్వేరు పురాణకథలు చెప్పుకుంటుంటాం.

# స్వేచ్ఛా భానుడి ప్రభాత కాంతి

కవిసిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు కొంత మంది ఇంటి పేరో, ఊరికొక్క వీధి పేరో కాదు- గాంధీ. మనం నిత్యం కరెన్సీ నోట్ల మీద చూసే బొమ్మ, నడి రోడ్డు మీద దాటే విగ్రహం అంతకన్నా కాదు. దాస్య శృంఖలాల నుంచి భారతమాతకు విముక్తి సాధించిన మహోన్నత స్వాతంత్ర్య యోధుడు గాంధీ. స్వేచ్ఛా భానుడి ప్రభాత కాంతి గాంధీ. పదవులు కోరని పావని మూర్తి. జనకోటి హృదయాలు ఏలిన చక్రవర్తి, అహింసా తత్వ ప్రవక్త... ఇలా గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే. నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి ప్రపంచ చరిత్ర ప్రగాఢ ముద్ర వేసిన మహాత్ముడు. ఆయన జన్మదినమైన అక్టోబర్ 2ని ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ఆయన అగ్రగణ్యుడు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేం. అహింసాత్మకంగా పోరాడితేనే స్వాతంత్ర్యోద్యమం సామాన్య జనంలో విస్తరిస్తుందని ఆయన విశ్వసించారు. ఆనాటికి దేశంలో జమీందారీ వ్యతిరేక పోరాటాలతో సహా దేనిని చూసినా ప్రధానంగా హింసే కనిపిస్తుంది. కానీ, బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా ఆయన నిర్వహించిన పోరాటాలన్నీ అహింసాత్మక పద్ధతుల్లోనే జరిగాయి. అలా దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన ఈ అహింసామూర్తి చివరకు ఒక మతోన్మాది ఘాతుకానికి బలికావడం ఒక విషాదం. బ్రిటన్‌లో న్యాయవాదిగా అడుగుపెట్టినప్పుడు జాతివివక్షను ప్రత్యక్షంగా అనుభవించి, దానిని ఎదిరించి పోరాడాలని నిర్ణయించుకున్నాడు. స్వదేశానికి తిరిగివచ్చాక జీవితపర్యంతం అస్పృశ్యత, కుల వివక్ష, మత విద్వేషాలకు వ్యతిరేకంగా నిలిచిపోరాడాడు. ఆయన అనుసరించిన, సత్యాగ్రహం, అహింసాయుత మార్గాలమీద జలియన్ వాలాబాగ్ ఘటన తరువాత వ్యతిరేకత ఎదురైనప్పటికీ వాటినే నమ్ముకున్నాడు, స్వరాజ్యం సాధించాడు. ఆయన చూపిన సహాయనిరాకరణ మార్గం బ్రిటిష్ ప్రభుత్వాన్ని భయపెట్టింది, క్విట్ ఇండియా ఉద్యమం పాలకుల గుండెల్లో దడపుట్టించింది. ఉద్యమంలో ఉన్నా, జైల్లో ఉన్నా తన ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ వెనక్కుతగ్గని ధీరుడు ఆయన. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించడాన్ని చివరివరకూ వ్యతిరేకించి, విధిలేక దానికి లొంగిన గాంధీని దేశం ముక్కలుకావడం తీవ్రంగా బాధించింది. దేశ విభజన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఇవ్వాల్సిన రూ.55 కోట్లు ఆ దేశానికి ఇచ్చేందుకు భారత ప్రభుత్వం నిరాకరించినప్పుడు నిరాహారదీక్షకు దిగి మరీ ఒప్పిందం గాంధీ పట్ల కొందరికి ద్వేషం పెంచింది. ముస్లింలకు ఆయన వత్తాసు పలుకుతున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే భారతదేశానికి తీరని నష్టం వాటిల్లుతుందనే ప్రచారం జరిగింది. అదే ఆయన హత్యకు కారణమయ్యింది. 1948 జనవరి 30 సాయంత్రం ఢిల్లీలో బిర్లా



నివాసం వద్ద ప్రార్ధనా మందిరానికి వెళుతుండగా, నాథూరామ్ గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. జగత్తును ప్రభావితం చేసిన ఓ మహా ప్రాణం 'హే రామ్' అంటూ అనంత వాయువుల్లో కలిసిపోయింది. అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు స్ఫూర్తిదాయకమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా అనడం గాంధేయ పద్ధతులకు వర్తమాన ప్రపంచం ఎంత ప్రాధాన్యమిస్తుందో అర్థమవుతుంది. నేటి మన సమస్యలను గాంధీ మార్గంలో మాత్రమే పరిష్కరించుకోగలమనడంలో అతిశయోక్తి లేదు.

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కన్నుల పండువగా సాగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కవిత లు హాజరై మహిళ జర్నలిస్టులతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ పాటలకు అనుగుణంగా కళాకారులతో కలిసి సాంప్రదాయ నృత్యాలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు ప్రతి ఏడాది క్లబ్ లో కొనసాగుతున్నాయి. మహిళా పాత్రికేయురాల్లు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. వేడుకలను పురస్కరించుకొని క్లబ్ పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి లకు నివాళులు అర్పించిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు




మేడిపల్లి, అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి)జాతిపిత మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆ మహనీయుల మార్గంలో నడవాలని సూచించారు.దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కే నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి తిరుపతిరెడ్డి, టీయూడబ్ల్యూజే ఉప్పల్ కాంసెన్సీ అధ్యక్షుడు పల్ల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్, అమ్మిశెట్టి శ్రీధర్ రావు, కోశాధికారి యాదగిరి మరియు సీనియర్ జర్నలిస్టు కే చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో నడవాలి: ఎంపీడీవో, మండల ఎంపీపీ



బోనకల్, అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ154వ జయంతి వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమర యోధుడుగా, అహింసావాదిగా, యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన వక్తిత్వం కలిగిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి గాంధీ అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలు, నినాదాలను మరోసారి గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో నడవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆళ్ళ పాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు జాతిపిత చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కలకోట గ్రామంలో పీసీసీ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఉమా, ఏపీఓ బసవోజ్ కృష్ణకుమారి, ఈ ఓ ఆర్ డి శాస్త్రి, మండల పరిషత్ అధికారులు, ఈజీఎస్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సంజీవరావు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఫ్రెండ్స్ అసోసియేషన్ దుర్గా మాత మండపం వద్దకు ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి .సంజీవ రావు విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.వారిని అమ్మవారి సమక్షంలో శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ లయన్ కెవి.రమేష్ రాజు, శివ ప్రసాద్, గుంటి కిరణ్ కుమార్, వెంకటేశ్,యాదయ్య, ఎట్టయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పెంచిన సీఎం కేసీఆర్ కు పాలాభిషేకం

**ఏఐటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్ నాయక్**



వికారాబాద్ బ్యూరో 2 అక్టోబర్ ప్రజాపాలన : గిరిజనులకు ఆదివాసులకు 6 శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచిన సీఎం కేసీఆర్ కు పాలాభిషేకం నిర్వహించామని ఏఐటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్ నాయక్ అన్నారు. ఆదివారం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏఐటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్ నాయక్ జలంతో శుద్ధి చేసి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏఐటిఎఫ్ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులు ఆదివాసులు ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి చేసిన పోరాట ఫలితం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని గిరిజన ఆదివాసీల సంఘాలు సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటారని తెలిపారు. రిజర్వేషన్లు పెంపుదలతో ఏ గిరిజన ఆదివాసి బిడ్డ నష్టపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత సీఎం కేసీఆర్ దేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలలో పెంచిన రిజర్వేషన్ను అమలు చేయాలని కోరారు. గ్రూప్ 1, 2. పోలీసు శాఖ, విద్యా సంస్థలలో పెంచిన రిజర్వేషన్ను అమలు చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూముల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. నవాబుల భూములను తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములను వారికే పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామలత బాయి, రాష్ట్ర కార్యదర్శి గోపాల్ నాయక్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ ధరమ్ సింగ్ నాయక్ జిల్లా కార్యదర్శి దశరత్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రాథోడ్ లక్ష్మీబాయి ఏఐటిఎఫ్ నాయకులు బలరాం భాను నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ విమర్శించారు ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని, దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందని దీనికి ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు, దేశంలో వివిధ ప్రభుత్వ శాఖలలో దాదాపు 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వీటికి ప్రభుత్వం ఇప్పటికీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయటం లేదని, కనీస ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం లేదని విమర్శించారు, అదేవిధంగా రాష్ట్రంలో కూడా దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వీటికి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రతిసారి ప్రభుత్వం మాటలు చెబుతుంది కానీ ఆచరణలో ఒక్క అడుగు కూడా వేయడం లేదన్నారు, యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు, దేశంలో ప్రభుత్వాలు యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని తద్వారా దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది, కాబట్టి ప్రభుత్వాలు తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా పి జగన్ ఎన్నిక

అనంతరం డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నూతన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన పి.జగన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు రాజు, జిల్లా అధ్యక్షులు జక్కిడి అనిల్ రెడ్డి, నాయకులు ఆలంపల్లి జంగయ్య, స్వామి, శివ శంకర్, లెనిన్, హఫీజ్, లింగస్వామి, దినేష్ విప్లవ్, ప్రభు, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేర్చాలి

**సిద్దులూరు సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్**



వికారాబాద్ బ్యూరో 2 అక్టోబర్ ప్రజాపాలన : మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేర్చాలని సిద్దులూరు గ్రామ సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్ హితవు పలికారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోగల సిద్దులూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్ పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు గాంధీ జయంతి వేడుకలు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధులూరు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ 153 వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిద్ధులూరు గ్రామానికి 650 బతుకమ్మ చీరలు వచ్చినవని తెలిపారు. రేషన్ కార్డులో పేరు ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు అందచేస్తామని స్పష్టం చేశారు. గ్రామసభ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు హరితహారం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి మురికి కాల్వల శుభ్రత మోరీలలో చెత్తాచెదారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాల గురించి చర్చించారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేసిన వారికి గ్రామపంచాయతీ నుండి జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఎవరి ఇండ్ల ముందు ఉన్న మోరీలలో చెత్తాచెదారం వేస్తే ఆ ఇంటి యజమానికి కూడా జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి యజమాని మరుగుదొడ్డిని నిర్మించుకొని ఆ మరుగుదొడ్డిని కుటుంబ సభ్యులందరూ ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరుగుదొడ్డిని ఉపయోగించుకునేలా అలవాటు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కిష్టయ్య పిఎసిఎస్ డైరెక్టర్ అనంతయ్య బాలయ్య గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బిసి కుల గణన చేయాలి: తెలంగాణ బి సి జాగృతి డిమాండ్



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన : తెలంగాణ బి సి జాగృతి 7వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా రెడ్డి కాలనీలో తెలంగాణ బి సి జాగృతి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బి సి జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసి కుల గణన చేయాలని, రాష్ట్రప్రభుత్వం సమగ్ర సర్వే లో బి సి ల శాతాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.బి సి కులాలలో వెనుకబడ్డ వర్గాలకు బి సి బందును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మడుపు రాంప్రకాష్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బిట్రగుంట రాంబాబు, మెంతియాల సంతోష్, కోశాధికారి సల్ల విజయ్ కుమార్, యువ జాగృతి అధ్యక్షులు మాచర్ల సదానందం, నాయకులు సాగర్, పురెళ్ళ రాజమౌళి, గందె తిరుపతి,హరీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ నూతన విగ్రహ ఆవిష్కరణ



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన : మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని గాంధీ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అండాలమ్మ కాలనీలో ఆవిష్కరణ చేసి, నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ ఎ ఐ సి సి సభ్యులు ప్రేమ్ సాగర్ రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన మార్గం అదర్శనీయం



జన్నారం, అక్టోబర్ 02, ప్రజాపాలన: మండలంలోని పోన్కల్ గ్రామపంచాయతి గాంధీ నగర్ లో లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతి ల సందర్భంగా గాంధీ చూపిన మార్గం దేశానికి చేసిన సేవలు అదర్శనీయమని బిజెపి బీజేవైఎం మండల అధ్యక్షులు, గోలి చందు, ముడుగు ప్రవీణ్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోన్కల్ గ్రామంలో గాంధీ నగర్ వారి జయంతిని పునర్కరించుకోని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి, మహాత్మా గాంధీ చిత్ర పాటనికి పూలమాల వేసి నివాళ్లలర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం నాయకుడు కొండపల్లి మహేష్,చింతలపల్లి బూత్ అధ్యక్షుడు మూదేళ్ల శంకర్, ఖానాపూర్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ బురగడ్డ జగన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళులు



జన్నారం, అక్టోబర్ 02, ప్రజాపాలన: జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీనగర్ లో గాంధీ విగ్రహం వద్ద అదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ దేశానికి చేసిన త్యాగం బ్రిటిషలను దేశం నుండి తరిమికొట్టిన విధానాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోర్లకుంటా ప్రభుదాస్, ప్రధానకార్యదర్శి ఫసిఉల్లా, పట్టణ అధ్యక్షులు దూమల్ల రమేష్, బిసి సెల్ అధ్యక్షులు బెనవేణి రాజన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇంద్రయ్య, వార్డు మెంబర్ బెనవేణి గంగన్న, సోషల్ మీడియా రాష్ట కార్యదర్శి హేమంత్ చారి, యూత్ కాంగ్రెస్ నాయకులు మంద రాజేష్, అబ్దుల్ ముజ్జు, దూమల్ల ప్రవీణ్, దూమల్ల ప్రశాంత్, రోహిదాస్, రాహుల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి అజ్మత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పలాభిషేకం చేసిన కార్పొరేటర్ సుభాష్ నాయక్




మేడిపల్లి, అక్టోబర్2 (ప్రజాపాలన ప్రతినిధి):గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో 6 నుండి 10 శాతం రిజర్వేషన్లు పెంచుతూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం వల్ల గిరిజనుల జాతికి ఎంతో మేలు చేశారని పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు రిజర్వేషన్లు పెంచినందుకు సీఎం కేసీఆర్, మంత్రిలు సత్యవతి రాథోడ్, చామకూర మల్లారెడ్డి చిత్రపటాలకు కార్పొరేటర్ సుభాష్ నాయక్, మేడ్చల్ జిల్లా ఎస్టి నాయకులు పాలాభిషేకం చేశారు.

## సిపిఎస్ టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మధిర రూరల్ అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సిపిఎస్) నందు ఆదివారం 1996-2001 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందంగా ఉత్సాహంగా గడిపారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో సిపిఎస్ బాల్య మిత్రులు పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం తో పాటు సిపిఎస్ స్కూల్లో టెన్త్ చదివే విద్యార్థులకు తమవంతుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కేవీఆర్, వరప్రసాద్, అనిల్, నాగరాజు,గోపాల్, మధు, యాకోబ్, రవీందర్, హరిలాల్, హమీద్, రామకృష్ణ, శ్రీకాంత్, బి.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## పులుసుమామిడిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు: సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 2 అక్టోబర్ ప్రజాపాలన : మహాత్మా గాంధీ సూచించిన ఆశయాలను ప్రతి పౌరుడు అనుసరించాలని పులుసుమామిడి గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుసుమామిడి గ్రామంలో గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాములు మహాత్మా గాంధీ 153 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి మాట్లాడుతూ పులుసు మామిడి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నానని తెలిపారు గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు 80% వరకు పూర్తి చేశానని స్పష్టం చేశారు. త్వరలో గ్రామంలోని అన్ని బావులపై జాలీలు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్సార్ టిపి ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



బోనకల్, అక్టోబర్ 2(ప్రజాపాలన ప్రతినిధి: మండల వైయస్సార్ టిడిపి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా బోనకల్ మండలంలోమహాత్మా గాంధీ విగ్రహానికి పూలవమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు, మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్, యూత్ మండల అధ్యక్షుడు మందా నాగరాజు మాట్లాడుతూ హింసించే ఆయుధముగా బ్రిటిష్ పాలకులను గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్ముని ఆశయాలు మనకి ఆదర్శమని అన్నారు. ఆయన చూపిన శాంతి అహింస దారులను మన మార్గముగా మలుచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్ డి సైదా బాబు, యూత్ అధ్యక్షుడు నాగరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దొంత రవి ,అధికార ప్రతినిధి ప్రేమ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు ఎస్.కె మౌలాలి, ఆళ్ళ పాడు గ్రామ అధ్యక్షుడు కందుల వెంకయ్య, గార్లపాడు గ్రామ అధ్యక్షుడు కట్ల రాజయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజీ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుతెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గాంధీజీ 153వ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి 118 వ జయంతిని పురస్కరించకుని తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారు అందించిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వ్యాపారం పేరుతో భారతదేశం వచ్చిన బ్రిటీష్ వారు వారి ప్రభుత్వాన్ని ఏర్పరచారని అట్టి వారి 200 సంవత్సరాల ప్రభుత్వాన్ని గాంధీ సత్యం అహింస సత్యాగ్రహం లను ఆయుధాలుగా చేసుకుని పోరాటానికి నాయకత్వం వహించి గద్దె దించారన్నారు భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. తన సమకాలీన సమస్యలైన అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు చివరి వరకు హిందూ ముస్లింల ఐక్యత కోసం పోరాడారన్నారు ఆనేపథ్యంలోనే గాంధీజీ హత్య గావింపబడ్డారని రామనాథం చెప్పారు గాంధీజీ ఆశయాలమార్గంలోనే అన్న ఎన్టీఆర్, చంద్ర బాబు గర్లు ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు జనాభాలో సగభాగమున్న మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని, కుల, మత ,వర్గ ,విభేదాలకు తావివ్వని పరిపాలన అందించి బడుగు బలహీన వర్గాలవారికి రిజర్వేషన్లు పెంచారని అలాంటి మహనీయులు స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని వర్ధంతిన కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని ,కేంద్ర ప్రభుత్వం ఎన్టిఆర్ కు భారతరత్న బిరుదును ప్రధానం చేయాలని రామనాధం కోరారు గాంధీజీ ఆశయాలకు ఆయన పాటించిన విలువలకు పాలకులు తిలోదకలిచ్చారని ప్రజాస్వామ్య స్థానే నియంతృత్వ పాలనకు తెరలేపారని రామనాథం మాట్లాడుతూ అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కొట్టుకోవడం దుర్భాష లాడు కోవటంతో గాంధీజీ కన్న కలలను కల్లలు చేశారన్నారు ప్రజలు వీరికి గుణపాఠం చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అని అన్నారు టీడీపీ గాంధీజీ ఆశయాలనే శిరోధార్యంగా భావిస్తున్నదని అనితెలియజేశారు ఈ కార్యక్రమంలో శేఖర్ బాబు పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, రామకోటి,వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ, ఐ టీడీపీ అధ్యక్షులు అనుమోలు సతీష్, చట్టు వెంకటేశ్వర్లు, గడ్డం మల్లికార్జున, రామ్మోహన్ రావు, రత్నకుమారి, వరమ్మ, కాశీ రావు, రాయప్ప, తదితరులు పాల్గొన్నారు

## దళిత బంధు దేశానికే ఆదర్శం: డా.కోట రాంబాబు



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలోదళిత బంధు యూనిట్ ను పంపిణీ చేసిన డా.కోట రాంబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదళిత కుటుంబాల ఆర్థిక అభ్యున్నతిని కాంక్షిస్తూ కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం అమలుకు సంకల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబులి అన్నారు.పాతర్లపాడు గ్రామంలో దారెల్లి రమేష్, సురేష్ కు దళిత బంధు ద్వారా మంజూరు అయిన జెసిపి ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ... దళిత బంధు దేశానికే ఆదర్శం అని, లబ్దిదారులు ఈ మొత్తాన్ని తమకు నచ్చిన వ్యాపార రంగంలో పెట్టుబడిగా పెట్టి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, తద్వారా మరో పది మందికి ఉపాధి కల్పించాలన్నదే దళిత బంధు పథకం ఉద్దేశ్యమని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలనే తపనతో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల వారి కోసం పెద్ద ఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాండ్ర పిచ్చయ్య , ఎంపిటిసి బొర్రా ప్రసాద్ , ఉప సర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు , మాజీ ఎంపిటిసి వీరబాబు , పంగా గోపయ్య , ఐతం అదినారయణ , ఇండ్ల సురేష్ , పొట్టా ప్రసాద్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను సాధించాలి: సర్పంచ్ విజయలక్ష్మిరాచయ్య



వికారాబాద్ బ్యూరో 02 అక్టోబర్ ప్రజాపాలన : మహాత్మా గాంధీ ఆశయాలను సాధించాలని కోటమ్మర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అన్నారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలో గల కోటమర్పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అధ్యక్షతన మహాత్మ గాంధీ 153వ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసుకొని గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ చీరలు మహిళలకు గ్రామ సర్పచ్, ఎంపీటీసీ, వార్డుమెంబర్ల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా నూతనంగా మంజూరైన ఆసరా – వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల లబ్దిదారులకు డబ్బులు గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటమర్పల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య మాట్లాడుతూ వ్యక్తిగత పనులు ఉన్న రైతులు ఉపాధిహామీ ద్వారా చేపట్టే పనుల కొరకు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని హితవు పలికారు. ఎవరికి వారు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ స్పష్టం చేశారు. 3 సంవత్సరాల పై నుండి ప్రతి ఒక్కరి పిల్లల పేర్లు అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించాలని అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆరోగ్యపరంగా ఇబ్బంది కలిగిన మన ఆశా వర్కర్లకు వెంటనే చెప్పాలన్నారు. కోటపల్లి గ్రామానికి 1200 బతుకమ్మ చీరలు వచ్చినవని తెలిపారు. 79 మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరు అయ్యాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి స్వప్న, ఎంపీటీసీ సుజాత వెంకట్ రెడ్డి, వార్డుమెంబర్లు, రవి, రాహుల్, జైహింద్ రెడ్డి, తుడుం పూలమ్మ, పోచారం నర్సమ్మ, అంగన్వాడీ టీచర్ అమృతమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్ గౌడ్, విఓఎ నర్సింహా, ఆశా వర్కర్లు కిష్టమ్మ, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ నర్సింహారెడ్డి రెడ్డి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తహసీన్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోచారం రాజు, బాలరాజు, రాచయ్య, నర్సింహా, కారోబార్ సురేందర్ రెడ్డి, మహిళలు, యువకులు గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి: జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల, అక్టోబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జెడ్పీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. మహాత్మా గాంధీ అందించిన అహింస ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరజ్యం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఇంఛార్జి ఎంపిడిఒ గంగాధర్ జిల్లా పరిషత్ సిబ్బంది మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు



మేడిపల్లి, అక్టోబర్2 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిసి అరుణకుమారి, ఈఈ నాగేందర్, కార్పొరేటర్లు బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ,కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకటరావు, రజిత పరమేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బాన్నలా ప్రవీణ్ ముదిరాజ్, గరిక సుధాకర్, పల్లే నరసింగరావు, చింతల నరసింహారెడ్డి,గోరిగే ఐలేశ్ , మల్లేష్, మున్సిపల్ అధికారులు సిబ్బంది టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




బోనకల్ ,అక్టోబర్ 02 ప్రజాపాలన ప్రతినిధి : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ. బ్రిటిష్ వారి బానిస పాలన నుండి భారతదేశానికి విముక్తి తీసుకురావడానికి జరిగిన స్వాతంత్ర్య పోరాటం లో గాంధీ జి ముఖ్య పాత్ర పోషించారని, శాంతి అహింసా అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిని తరిమికొట్టారని,అన్నారు. నేటి యువత గాంధీజీ ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సాదినేని హనుమంతరావు, బానోతు శివాల నాయక్, ఏసుపోగు నాగేశ్వరరావు, మన్నెపూడి గోర్కే,చితిరల వెంకటేశ్వర్లు, సంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి ఘనంగా జరిపారు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజా పాలన ప్రతినిధి.: జాతి పీత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలోని యాచారం గ్రామపంచాయతీ లో ఎంపీపీ కొప్పుసుకన్య బాషా పూలమాల వేసి ఘననివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం సర్పంచ్ శ్రీధర్ రెడ్డి. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగశ్రావణి



జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని పట్టణంలోని పురనిపేట, మంచినిల్ల బావి, గాంధీనగర్ లో వారి విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగశ్రావణిప్రవీణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ. జీవితాన్ని ఒక ప్రయోగశాలగా మార్చుకుని తన విశ్వసాలను, సిద్ధాంతాలను అంధులో పరిశోధించిన గాంధీజీ. భారతీయ చింతనకు కొత్త రంగులద్దారు. సత్యం, అహింసలను వెలుగులోకి తెచ్చి, ఒక వినూత్న పద్ధతిలో ఆచరించి చూపారు. అందుకే అయన విష్వజ్యోతి అయ్యారు. ఆయనే సిద్ధాంతాలు పాటిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని, వారి ఆశయాలు ప్రతి ఒక్కరి గుండెల్లో చీర స్థాయిగా నిలిచి ఉన్నాయని తెలిపినరు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గంగాధర్, వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ ఫోరమ్ ఉపాధ్యక్షులు బోడ్ల జగదీష్, కౌన్సిలర్స్ మేక పద్మావతి, నక్క జీవన్, కో అప్సన్ రియాజ్ మామా, శ్రీనివాస్, డిఈ రాజేశ్వర్, కార్యాలయ సిబ్బంది, నాయకులు టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దూమల్ల రాజు కుమార్, బలే శంకర్, మేక పవన్, కొత్తకొండ అంజయ్య, పవన్, శ్రీనివాస్, క్రాంతి, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.


ప్రజాపాలన


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్యా.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9866027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఇష్యూ పాతబడ్డదట



**బిఎస్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

వీటిని పరిష్కరించడానికి మావో, సాంస్కృతిక విప్లవం చేయాలన్నాడు. దీన్నే నేను వాయిదా పడిన ప్రధాన వైరుధ్యాలే, సాంస్కృతిక విప్లవం అని "గతితర్క తత్వదర్శన భూమిక" పుస్తకంలో వివరించాను. చేగువేరా దీన్నే మరొక పద్ధతిలో విప్లవ పరిస్థితులు ఎప్పుడూ ఉంటాయి. కావలసిందల్లా నాయకత్వం వహించి, ప్రజలను ముందుకు నడపడమే అని అన్నాడు. ఇలా పాత పడ్డ ఇష్యూలు అని పిలిచేవి. ఆధిపత్య వర్గాల ఆధిపత్యం పై చేయిగా స్టేటస్‌కోగా కొనసాగుతున్నది అని అర్థం. వాటిని ప్రశ్నించి, నిలదీసి పరిష్కరించుకోవడం కోసం నిలబడ్డప్పుడు అవి ఉద్యమాలు అవుతాయి. అలా ఏ ఉద్యమమైనా పాతపడ్డ ఇష్యూలను వర్తమానంలోకి తెచ్చి పరిష్కరించడం కోసం చేసే కృషే అని చెప్పవచ్చు.

అలా అర్థవలస, అర్థభూస్వామ్య వ్యవస్థ ఈ సమాజంలో కొనసాగుతున్నది అని చెప్తున్నామంటేనే పాత పడ్డ ఇష్యూలను, పాతపడి స్థిరపడి కొనసాగుతున్న ఇష్యూలను తిరగేసి వాటిని మార్చుకోవాలి, మార్పు కావాలి అని కోరడం కోసమే ఉద్యమాలు చేస్తుంటాం. అందువల్ల ఇష్యూ పాతపడ్డది అని ఎవరు మాట్లాడినా అది పలాయనవాదం తప్ప పరిష్కారం కాదు. కుల సమస్యను పరిష్కరించాలంటే తర్వాత పరిష్కరిద్దాం అని వాయిదా వేయడం కూడా పలాయనవాదమే.

ఇంత వివరంగా ఆరోజు వాదించగలిగి ఉంటే ఉద్యమాల్లో చాలా మార్పులు వచ్చి ఉండేవి. వాళ్లేదో గొప్ప మేధావులు అనే భ్రమలు, గౌరవాలు ఉండడం వల్ల మన మెదడు, మేధస్సు పనిచేయకుండా పోతుంది.


ఇష్యూలు, సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. వాటిని ఎప్పుడైనా పరిష్కరించుకోవాల్సిందే. ఇష్యూ పాత పడ్డది అంటే సరిపోదు. ఎప్పుడైనా సరే దాన్ని వర్తమానంలోకి తెచ్చి పరిష్కరించుకోవాల్సిందే. చేగువేరా విప్లవ పరిస్థితులు ఎప్పుడూ ఉంటాయి అనడంలోనే పాత పడ్డ ఇష్యూలు టేకప్ చేయడానికి నాయకులకు ఎప్పుడూ రెడీగా ఉంటాయి అని అర్థం.

## ఉపాధి పనులపై నూతనకల్లులో గ్రామసభ



తల్లాడ, అక్టోబర్ 2 (ప్రజాపాలన న్యూస్): మండలంలోని నూతనకల్లు గ్రామంలో ఉపాధి హామీ పనులపై ఆదివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ సభ ఏర్పాటు చేశారు. సభకు ఎంపీడీవో భీమి రెడ్డి రవీంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనుల ద్వారా పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. తోలుత పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ తూము శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభలో గ్రామాభివృద్ధికి పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారాములు, సెక్రటరీ ఇజాజ్, నాయకులు కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం



మధిర అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి పాల్గొని అమ్మవారు పూజలు అందుకొని అనంతరం అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మొండితోక రాణి, మరియు 18 వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరిగే రజినీ. దేశభక్త యువజన సంఘం వారి ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించ బడుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈ సందర్భంగా దేశభక్తి యువజన సంఘం కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లడక బజారులో దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి దసరా మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తూ దాతలు సహకారంతోభారీ అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని వారు తెలిపారు ఈ నవరాత్రి కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి కుంకుమ పూజ సాయంత్రం బతకమ్మ కార్యక్రమం చేస్తూ దాతలు అందరూ సహకారంతో దిగ్విజయం చేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీమతి మొండితోక రాణి, మరియు 18 వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరిగె రజిని దేశభక్తి యువజన సంఘం సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

మధిర రూరల్ అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మండల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారుకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్‌లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారు. ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికింది. కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారు. ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారు. నా జీవితమే నా సందేశం అని చాటిన మహనీయుడు గాంధీజీ. అహింసాయుత మార్గంలోనే ఆయన సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. ప్రపంచానికి ఆయన అందించిన పదునైన ఆయుధం అది. మహాత్మా గాంధీ అందించిన అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచింది. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ అందరికంటే ముందుంటారు అని చెప్పొచ్చు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా అయింది అన్నారుఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు లికోనాధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, పారుపల్లి విజయకుమార్‌లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి మండల గాంధీ పదం అధ్యక్షుడు లిబోడేపూడి గోపిలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి పట్టణ కాంగ్రెస్ నాయకులు లితలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్ ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, బండారి నరసింహారావు, నూరు మొహమ్మద్,గద్దల విజయ్, మైలవరపు చక్రిలి మొదలవారు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమం

మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుశ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో నివాళులర్పించిన గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి కిఆర్య వైశ్య ప్రముఖులు ఘనంగా పూలమాలలతో నివాళులర్పించిన వైశ్య ప్రముఖులు గాంధీ జయంతి సందర్భంగా శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు తదుపరి మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి నివాళులు అర్పించిన శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు శ్రీ కురువెళ్ళ కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ జయంతి వేడుకలు అన్ని వర్గాల ప్రజలకు గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఆయనని ఆదర్శంగా తీసుకుంటూ మనం అందరం గాంధీజీ నమ్మిన సిద్ధాంతం మార్గంలో నడుద్దామని వారు తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం కమిటీ మరియు వనమా ఝాన్సీ లక్ష్మి, ఇరుకుళ్ళ లక్ష్మి నరసింహారావు, పుల్ల కాండం చంద్రశేఖర్, వనమా కిరణ్ కుమార్, దాచేపల్లి ముత్యాలరావు, నంబూరు మురళీకృష్ణ ఇరుకుల్లా రాధాకృష్ణమూర్తి, మిరియాల రమణ గుప్తా వందనపు శ్రీనివాసరావు, మిట్టపల్లి పుల్లారావు మాధవరపు రమేష్ బాబు ఇరుకుల్ల నాగేశ్వరరావు మహంకాళి శ్రీనివాసరావు . వేములపల్లి మల్లికార్జునరావు మరియు కళ్యాణ మండప సభ్యులు తదితరులు పాల్గొన్నారులి.

## ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం నాడు నందు ఘన్నగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలసి ఘనంగా నివాళులు అర్పించిన అధికారులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో మనమందరం ఉండాలని వారు తెలిపారు ఆయన అడుగుజాడల్లో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్దామని వారు తెలిపారు అదేవిధంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ రాంబాబు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎక్సైజ్ ఆఫీస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఎక్సైజ్ సీఏ నాగేశ్వరావు ఘనంగా నిర్వహించారు నిర్వహించారు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పలు కార్యాలయాల్లో పలు పార్టీ కార్యాలయాల్లో అధికారులు అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు మున్సిపాలిటీ కార్యాలయం నందు మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కార్యాలయ సిబ్బంది శిరీష ఖాదర్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు 2 వార్డు కౌన్సిలర్ ఇక్బల్ , 8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు , 11వ వార్డు కౌన్సిలర్ మాధురి , మేనేజర్ రవీందర్ , జూనియర్ అసిస్టెంట్ విజయ్ , వార్డు సూపర్వైజర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దేవి నవరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కందికంటి అశోక్ కుమార్ గౌడ్ సల్లా రాజిరెడ్డి



మేడిపల్లి, అక్టోబర్2 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి మండపం వద్ద ఆదివారం టీడీపీ మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నేత సల్లా రాజిరెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రుద్రగోని రాజ్ కుమార్ గౌడ్, బజారు వేణు గౌడ్, సోమసాని ప్రవీణ్ ముదిరాజ్, బుర్ర శేఖర్ గౌడ్, పల్లె గణేష్ గౌడ్, కృష్ణారెడ్డి, రంగ భాస్కర్ గౌడ్, మీనంపల్లీ మల్లేష్ గౌడ్, పూడూరు కృష్ణారెడ్డి, నిఖిల్ గౌడ్,పునీత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధిఅహింసా, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ అని టీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలో గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిరు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,టిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకటరెడ్డి,కౌన్సిలర్లు మంగబర్ల జగదేశ్యాదవ్,నల్లబోలా మమతశ్రీనివాస్ రెడ్డి,బర్తకి జగన్,జ్యోతి,పద్మ మలేష్ యాదవ్,టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు జెర్కొని రాజు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,నాయకులు కాయతి మోహన్ రెడ్డి,మాజీ చేర్మెన్ కబాలపల్లి భరత్, కాయతి దర్శన్ రెడ్డి,గుంటి బీమ్ రావు,జంగారెడ్డి,వార్డ్ అధ్యక్షులు అంజిరెడ్డి, దూస వెంకటేష్ ముదిరాజ్,కాయ్యమ మహీందర్, టిఆర్ఎస్వి నాయకులు గుజ్జ శ్రీకాంత్ రెడ్డి,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈరోజు నల్లవెల్లి గ్రామంలో మహాత్మా గాంధీ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మన సర్పంచ్ మన రాజన్న..అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ గురించి పలు గ్రామ అభివృద్ధి గురించి సూచన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద్ కుమార్, గ్రామ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి ,వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, డీలర్ ,అంగన్వాడి టీచర్లు ,ఆశ వర్కర్లు ,మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రతిఒక్కరూ గాంధీ మార్గంలో నడవాలి

**ఎంపీపీ మెండెం లలిత**



మధిర రూరల్ అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీపీ లలిత పాల్గొని గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటాని పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ ఆదర్శంగా తీసుకొని మనందరం వెళ్లాలనిప్రతి ఒక్కరూ గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో నడవాలని పేర్కొన్నారు మండల పరిషత్ అధ్యక్షురాలు మెండెం లలిత సూచించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి మెండెం వెంకన్న మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం మూలనక్షత్రం సరస్వతీ దేవి అలంకారం



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏడవ రోజు మూలనక్షత్రం సరస్వతి దేవి అలంకారం భక్తులందరికీ తెలియజేయునది ఏమనగా దసరా సందర్భంగా దశావతారం సింహద్వారం నుండి ప్రవేశించి అమ్మవారిని దర్శించు కొన వలసిందిగా కోరుచున్నాము . పూజ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన సరస్వతి దేవి అమ్మవారు ఈ శరన్నవరాత్రి సందర్భంగా దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినాము అని తెలిపినారు. పూజ చేయించుకునే భక్తులు శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించదరు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారులి

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



మేడిపల్లి, అక్టోబర్2 (ప్రజాపాలన ప్రతినిధి)ం పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని బుద్ధ నగర్ కాలనీలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, మహేష్, ప్రమోద్ రెడ్డి, ప్రవీణ్, జంగారెడ్డి, నర్సిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యాంసుందర్ గుప్తా, ధనుంజయ గుప్త, యాదిరెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తయ్య, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దుర్గ మాతకు ప్రత్యేక పూజలు చేసిన వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలో వేణుగోపాలస్వామిభజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమాతమండపంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి దుర్గ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని దుర్గ మాత ను కోరుకున్నారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ కుటుంబ సభ్యులువేణుగోపాలస్వామి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాప్ రీమేక్ కి సీక్వెల్ చర్చలు నిజమా?



తమిళ హిట్ చిత్రం విక్రమ్ వేదా కి హిందీలో అదే పేరుతో రీమేక్ వచ్చిన విషయం తెల్సిందే. బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ మరియు స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ కలిసి నటించడం వల్ల విక్రమ్ వేదా సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఇటీవల విడుదల అయిన విక్రమ్ వేదా హిందీ వర్షన్ ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. ఈ మధ్య కాలంలో హిందీ సినిమాలు పెద్దగా ఓపెనింగ్స్ ను రాబట్టలేక పోతున్నాయి.. లాంగ్ రన్ లో కూడా బ్రేక్ ఈవెన్ ను సాధించలేక పోతున్నాయి. ఈ సినిమా పరిస్థితి కూడా అలాగే ఉంది. పైగా ఈ సినిమాకు రివ్యూలు కూడా పాజిటివ్ గా ఏమీ రాలేదు. అయినా కూడా విక్రమ్ వేదా కి సీక్వెల్ చేస్తామంటూ ప్రకటన వచ్చింది. హిందీలో విక్రమ్ వేదా కి వస్తున్న స్పందన చూస్తే చిత్ర యూనిట్ సభ్యులు తీవ్ర నిరాశలో ఉండి ఉంటారు అని అంతా అనుకుంటున్నారు. కానీ వారికి పెద్దగా నిరాశగా ఉన్నట్లుగా లేదు. పైగా వారు విక్రమ్ వేదా యొక్క సీక్వెల్ ను ప్లాన్ చేస్తున్నామని మీడియా వద్ద అనధికారికంగా చెప్పడం ఒకింత ఆశ్చర్యంను కలిగిస్తుంది. ఈమధ్య కాలంలో బాలీవుడ్ లో సౌత్ రీమేక్ లు బొక్క బోర్లా పడుతున్నాయి. అయినా కూడా వరుసగా రీమేక్ ల మీదే ఉత్తరాది ఫిల్మ్ మేకర్స్ పడుతున్నారు. వరుసగా రీమేక్ లు చేస్తున్నారు. ఇప్పుడు రీమేక్ కి సీక్వెల్ ను కూడా విక్రమ్ వేదా సీక్వెల్ 2 ద్వారా తీసుకు వస్తున్నారు. సీక్వెల్ లో కూడా ఈ ఇద్దరు హీరోలు నటిస్తారు అనే ప్రచారం జరుగుతోంది. త్వరలోనే సీక్వెల్ గురించి మరింత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# సినిమాకు సైన్ చేయాలంటే మహానటికి అవే ముఖ్యమట!



కీర్తి సురేష్.. ఈ మలయాళ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన కీర్తి సురేష్.. మలయాళ చిత్రం గీతాంజలి తో హీరోయిన్ గా మారింది. ఆ తర్వాత తమిళ తెలుగు భాషల్లోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది. ముఖ్యంగా తెలుగులో కీర్తి సురేష్ నటించిన మహానటి చిత్రం ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో తెలిసిందే. ఈ మూవీతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది స్టార్ హోదా ను అందుకున్న కీర్తి సురేష్ కు వరుసగా లేడీ ఓరియెంటెడ్ కథలు వచ్చాయి. ఈ క్రమంలోనే పెంగ్విన్ మిస్ ఇండియా గుడ్ లక్ సఖి చిత్రాలు చేసింది. నితిన్ కు జోడిగా రంగ్ దే అనే మూవీలో నటించింది. అలాగే తమిళ మలయాళ భాషల్లో సైతం పలు చిత్రాలు చేసింది. కానీ ఆయా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా పడ్డాయి. మహానటి తర్వాత సరైన హిట్ లేక సతమతమవుతున్న కీర్తి సురేష్కు సర్కారు వారి పాట రూపంలో హిట్ పడింది. టాలీవుడ్ ప్రిన్స్ మహేష్ బాబు పరశురామ్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ సినిమా వేసవి కానుకగా మే 12న విడుదలై సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాతో కీర్తి సురేష్ మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కింది. ఇదిలా ఉంటే.. తాజాగా కీర్తి సురేష్ తన కెరీర్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రేపటి గురించి తనకు దిగులు లేదని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తన పాత్రలకు న్యాయం చేయడానికే ఎప్పుడూ ప్రయత్నిస్తానని కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది. అలాగే ఏదైనా సినిమాకు సైన్ చేయాలంటే హీరోయిన్ హోదా ఒక్కటే సరిపోదని.. హీరో దర్శకుడు తన క్యారెక్టర్ కథలోని ఫీల్ అన్నీ ముఖ్యమని చెప్పుకొచ్చింది. అవన్నీ పరిశీలించాకే సినిమాను ఎంపిక చేసుకుంటానని కీర్తి సురేష్ పేర్కొంది. మొత్తానికి తనతో సినిమాకు సైన్ చేయించుకోవడం అంత ఈజీ కాదని కీర్తి సురేష్ చెప్పకనే చెప్పేసింది. కాగా ప్రస్తుతం ఈమె తెలుగులో న్యాచురల్ స్టార్ నానికి జోడీగా దసరా అనే మూవీ చేస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే మెగాస్టార్ చిరంజీవితో కలిసి కీర్తి సురేష్ భోళా శంకర్ అనే సినిమా చేస్తోంది. ఇందులో చిరుకు కీర్తి సోదరిగా కనిపించబోతోంది. ఇక తమిళంలో ఉదయ్ నిధి స్టాలిన్ హీరోగా తెరకెక్కుతున్న మా మన్నన్తో సహా మరిన్ని ప్రాజెక్ట్స్ కీర్తి సురేష్ చేతిలో ఉన్నాయి.

# ది ఘోస్ట్ ఫస్ట్ అండ్ లాస్ట్ ఛాయిస్ నాగార్జున




కొందరు దర్శకులు కథ రాసుకున్న తర్వాత దాన్ని పట్టుకుని ఇద్దరు ముగ్గురు హీరోల వద్దకు వెళ్తారు. కొందరికి కథ నచ్చుతుంది.. కొందరికి నచ్చదు. నచ్చిన హీరో ఆ కథతో సినిమాను చేసేందుకు సిద్ధం అవుతాడు. సినిమా విడుదల సమయంలో ఈ కథ ఆ హీరో వద్దకు వెళ్లింది.. ఈ హీరో వద్దకు వెళ్లింది అంటూ ప్రచారం జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు ది ఘోస్ట్ సినిమా కథ విషయంలో దర్శకుడు ప్రవీణ్ సత్తార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆయన ది ఘోస్ట్ సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఒక కథతో నాగార్జున గారి వద్దకు వెళ్లాను.. ఆ సమయంలో ఆయన ఏదైనా కొత్తగా ట్రై చేద్దాం అంటూ చెప్పారు. అప్పుడు ది ఘోస్ట్ కథను అనుకున్నాను. పూరిగా నాగార్జున గారిని దృష్టిలో పెట్టుకుని సినిమా కథ రాశాను. ఒక హీరోను దృష్టిలో పెట్టుకుని కథను రాయడం వల్ల సన్నివేశాల నుండి మొదలుకుని డైలాగ్స్ వరకు అన్ని కూడా ఆయన ఇమేజ్ కు తగ్గట్లుగా.. ఆయన అభిమానులు మెచ్చుతారా అన్న యాంగిల్ లో ఆలోచిస్తూ రాయాల్సి ఉంటుంది. ప్రవీణ్ సత్తార్ తాను కథను నాగార్జున గారిని దృష్టిలో పెట్టుకుని ఆయన్ను ఎలా అయితే అభిమానులు చూడాలి అనుకుంటున్నారో అలాగే చూపించేందుకు ప్రయత్నించాను అంటూ చెప్పుకొచ్చాడు.

# బిజినెస్ ఆఫ్ ప్యారిస్ గాలాలో దీపిక మెరుపులు!





బాలీవుడ్లో దీపికా పదుకొనే స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడా బ్యూటీ అక్కడ స్టార్ హీరోయిన్లలో ఒకరిగా చెలామణి అవుతున్నారు. స్టార్ హీరోలే దీపిక డేట్ల గురించి వెయిట్ చేసే సన్నివేశం ఎదురవుతుందంటే? దీపిక ఏ రేంజ్ కి చేరుకుందో చెప్పాల్సిన పనిలేదు. నటిగా ఎంత బీజీగా ఉందో..బ్రాండ్స్ ని ఎండార్స్ చేయడంలోనూ అమ్మడు అంతే బిజీ. ఈ అందమైన నటి ఫ్యాషన్ ఎంపికలు అంతే ఆసక్తికరం. సాంప్రదాయ దుస్తులను మరియు సాధారణ దుస్తులు రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ అన్ని వర్గాల ప్రియుల్ని ఆకట్టుకుంటుంది. తాజాగా అమ్మడు పారిస్లో జరిగిన బిజినెస్ ఆఫ్ ఫ్యాషన్ గాలా తళుక్కున మెరిసింది. డిజైనర్ దుస్తుల్లో దీపిక ఫ్యాషన్ ప్రియుల్ని ఆకట్టుకుంది. బ్లాక్ ప్యాంటు మరియు జాకెట్తో పాటు బంగారు కార్సెట్ను ధరించింది. అమ్మడు సొగసైన దుస్తులలో మరింత అందంగా ..ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈఫోటో నెట్టింట వైరల్ గా మారింది. దీపిక డిజైనర్ కి ప్రత్యేక కాంప్లిమెంట్స్ దక్కుతున్నాయి. దీపికతో పాటు మరికొంత మంది విదేశీ మోడల్స్ అందచందాలతో ఆకట్టుకున్నారు. కైలీ జెన్నర్.. జారెడ్ లెటో సహా మరికొందరు అత్యుత్తమ ఫ్యాషన్తో కనిపించారు. లెటో నల్లని తోలు చేతి తొడుగులు మరియు పింక్ బూట్లతో సహా పర్పుల్ లేటెక్స్ దుస్తుల్లో ఆకట్టుకుంది. కైలీ జెన్నర్ ముగ్లర్ చేత దుస్తుల్లో స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. ఈవెంట్లో ఆప్షే గ్రాహం.. నటాషా పూనావల్లా.. చార్లీ ఎక్స్సిఎక్స్ సహా మరికొంత మంది బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. దీపికా పదుకొణె సినిమాల సంగతి చూస్తే.. ప్రస్తుతం బాద్ షా షారుక్ ఖాన్ సరసన యాక్షన్-థ్రిల్లర్ పఠాన్లో నటిస్తుంది. సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాతో అమ్మడు షారుక్ తో మరోసారి తెరను పంచుకోవడం విశేషం.

# బాలీవుడ్ ని ఈ మల్టీస్టారర్ కూడా ఆదుకోలేదా?



బాలీవుడ్ సంధికాలంలో ఉంది. సరైన బ్లాక్ బస్టర్ లు లేక అల్లాడుతోంది. భూల్ భులయా 2 లాంటి చిన్న సినిమా .. కాశ్మీర్ ఫైల్స్ వంటి డాక్యు సినిమా విజయాలు సాధించకపోయి ఉంటే పరిస్థితి ఇంకెలా ఉండేదోననే చర్చ ఇటీవల సాగింది. అగ్ర హీరోల సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్లుగా మారుతుండడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలోనే ఓ సౌత్ రీమేక్ బాలీవుడ్ ని ఆదుకుంటుందని చాలా హోప్స్ పెట్టుకున్న సంగతి తెలిసిందే. హృతిక్ రోషన్ - సైఫ్ అలీ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ విక్రమ వేద పై చాలా ఆశలు అంచనాలు వేడెక్కించాయి. దానికి తగ్గట్టుగా తొలిరోజు సమీక్షలు చాలా అనుకూలంగా ఉన్నాయి. చాలా మంది దీనిని పరిపూర్ణ రీమేక్ అని అభివర్ణించారు. అంచనాల కంటే 1వ రోజు తక్కువ పనితీరు కనబరిచడమే నిరాశపరిచింది. అయితే ఈ సినిమా 2వ రోజు బెటర్ మెంట్ చూపిస్తుందని ఆశిస్తే అది కనిపించలేదన్న ఆందోళన ట్రేడ్ లో కనిపిస్తోంది. నిజానికి ప్రీ-రిలీజ్ బజ్ బాగానే ఉంది. సైఫ్ అలీ ఖాన్... హృతిక్ రోషన్ విడివిడిగా సినిమాను ప్రమోట్ చేయడంతో సందడిని పెంచగలిగారు. వీరి ప్రేమ-ద్వేషాలకు సంబంధించిన కెమిస్ట్రీని తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసారు. కానీ బాక్సాఫీస్ వద్ద అది ప్రతిఫలించకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. బాలీవుడ్ అంతటా బహిష్కరణ ధోరణి కారణంగా స్టార్ హీరోలు బెంబేలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల అక్షయ్ సామ్రాట్ పృథ్వీరాజ్ - దేవగన్ రన్వే 34 .. అమీర్ ఖాన్ లాల్ సింగ్ చద్దా వైఫల్యాలకు ఇది కూడా ఒక కారణమని భావిస్తున్నారు. ఆ తర్వాత మొదటి రోజు టిక్కెట్లు కొనడానికి ముందు చాలా మంది ప్రజలు సందేహిస్తున్నారు. విక్రమ్ వేద 1వ రోజు దాదాపు 10.58 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. కానీ హృతిక్ రేంజు స్టార్ కి ఇది చాలా తక్కువ. కొన్ని చోట్ల షోల సంఖ్య పెరిగాయని చెబుతున్నా కానీ అడ్వాన్స్ బుకింగ్ రిపోర్ట్స్ ఆశాజనకంగా కనిపించడం లేదు.

# దగ్గుబాటి వారసుడిపై ఆ ట్రిక్స్ వాడారట!




దగ్గుబాటి వారసుడు డి. సురేష్ బాబు తనయుడు రానా సోదరుడు దగ్గుబాటి అభిరామ్ హీరోగా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రేమకథా చిత్రాలతో యువతరాన్ని ఉర్రూతలూగించిన తేజ మళ్లీ ఇన్నాళ్లకు సరికొత్త ప్రేమకథతో అహింస అనే సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ ద్వారానే దగ్గుబాటి అభిరామ్ హీరోగా పరిచయం కాబోతున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తియింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రానా హీరోగా తెరకెక్కిన నేనే రాజు నేనే మంత్రి సినిమాతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చిన తేజ ఆ తరువాత సీత మూవీతో భారీ డిజాస్టర్ ని సొంతం చేసుకున్నారు. మళ్లీ తనదైన పంథాలో ట్రాక్ లోకి రావాలనే ప్లాన్ తో ఆయన అహింస సినిమాని ఎంచుకున్నారు. దీపావళికి ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది తేజ ఆలోచనగా తెలుస్తోంది. గతంలో ఎంత మంది ఆర్టిస్ట్ లని టెక్నీషియన్ లని వెండితెరకు పరిచయం చేసిన తేజ ఈ సినిమాతో అభిరామ్ ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఈ సందర్భగా ఓ మీడియాకు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అహింస విషయంలో దగ్గుబాటి వారసుడిపై తాను ఆ ట్రిక్స్ వాడానని దర్శకుడు తేజ పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేక్షకులు ఎప్పుడూ స్టార్ల కోసం చూడరు. మంచి సినిమా కావాలనుకుంటారు. మంచి కథలో గాడిదను హీరోగా పెట్టినా సినిమా హిట్టవుతుంది. చెత్త కథలో అబితాబ్ అమీర్ రజనీకాంత్ లు కలిసి నటించినా కూడా ఆడదు. ఎమోషన్ స్టోరీ బాగుంటేనే హిట్. నేను ఆ స్టోరీని నమ్ముకున్నాను. విజయా సురేష్ ప్రొడక్షన్స్ కథను నమ్మి పెద్ద సంస్థలుగా ఎదిగాయి. కంటెంట్ బాగుంది కాబట్టే ఓటీటీలో మనం విదేశీ చిత్రాలు చూస్తున్నాం.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989